



# విజయభాను






విశాఖపట్నం, మంగళవారం 05-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 255 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### న్యాయం చేయమని ఎన్నోసార్లు అడిగా..

## కేంద్రం కనికరించలేదు

టీడీపీ ఏ సమస్యపైనైనా పోరాటం చేస్తుది - భయపడే సమస్యే లేదు

కేంద్రం, వైకాపాలు ప్రజలను మభ్యపెడుతున్నారు

అచంచల విశ్వాసం దృఢసంకల్పంతో విజయం తథ్యం

రాష్ట్రపునర్నిర్మాణానికే నవ నిర్మాణ దీక్ష - జమ్మాదేవి పేటకు సి.ఎం వరాల జల్లు

ఎస్.కోటలో 'చంద్ర' కిరణాలు





విజయనగరం: నాలుగేళ్లు, 29 సార్లు ఢిల్లీకి తిరిగానని, ఏపీకి న్యాయం చేయాలని అడిగానని, అయినా కేంద్రం కనికరించలేదని అందుకే బయటకు వచ్చి కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. సోమవారం విజయనగం జిల్లా, ఎల్.కోట మండలం జమ్మాదేవి పేటలో గ్రామ దర్శినిలో చంద్రబాబు మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి సాక్షిగా ఏపీని అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి నరేంద్ర మోదీ మోసం చేశారని, ఇప్పుడు శ్రీవారినే మోసం చేసే తరువాయి 2లో

### తెలంగాణ రైతులు

## తెలివైన రైతులు

- రైతుబంధు, రైతుబీమాకు ఎల్ఐసితో అనుసంధానం
- 89 శాతం రైతులు సంతోషంగా ఉన్నారు
- తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు



హైదరాబాద్ : రైతుకు జీవిత బీమా కోసం ఎల్ఐసీతో ఒప్పందం చేసుకోవడం నా జీవితంలో నేను చేసిన గొప్ప పని అని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు. రైతుబీమా పథకానికి ఎల్ఐసీతో ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. రైతుబంధు, రైతుబీమా పథకాల అమలుపై సర్వత్రా సంతోషం వ్యక్తం అవుతుందని సీఎం చెప్పారు. రైతుబీమా పథకానికి ఎంత డబ్బు అవసరమైనా ప్రభుత్వం చెల్లిస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమలవుతుందన్నారు. 18 నుంచి 60 ఏళ్ల వయసున్న రైతులందరికీ రైతుబీమా వర్తిస్తుందన్నారు. రైతు మరణించిన పది రోజుల్లోనే బాధిత కుటుంబానికి బీమా సాయం అందేలా చూస్తామన్నారు. ఇప్పటికే రైతుబంధు పథకం ద్వారా రూ. 5 వేల కోట్లు రైతులకు అందాయని తెలిపారు సీఎం. చంద్రశేఖర రావు దేశానికి అన్నం పెట్టే రైతుకు సమస్యలు తరువాయి 2లో

## రాజకీయ కుట్ర పన్నుతున్నారు

- బినామీ ఆస్తుల విషయంలో కోర్టుకు హాజరు
- వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆరోపణ



అమరావతి: తనపై కావాలనే రాజకీయ కుట్ర పన్నుతున్నారని వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఏసీబీకి చిక్కిన డీఎస్పీ దుర్గాప్రసాద్ తనకు మిత్రుడని, దుర్గాప్రసాద్ నుంచి పొలం కొన్న మాట వాస్తవమేనని చెప్పారు. దుర్గాప్రసాద్ అవినీతితో తనకు సంబంధం లేదని, ఏసీబీ అధికారులు ఎన్నిసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానని రామకృష్ణారెడ్డి తెలిపారు.

బినామీ ఆస్తుల కేసులో రామకృష్ణారెడ్డి ఏసీబీ ఎదుట విచారణకు సోమవారం హాజరైనారు. రామకృష్ణారెడ్డిని 3 గంటలకు పైగా ఏసీబీ అధికారులు విచారించారు. ఆయన నుంచి అధికారులు కీలక సమాచారం రాబట్టారు. ఏసీబీ తనిఖీల్లో పట్టుబడిన డీఎస్పీ దుర్గాప్రసాద్ ఇంట్లో దొరికిన... ఆర్కే భార్య ఆస్తి పత్రాలకు సంబంధించి ఏసీబీ వివరాలు తెసుకున్నారు.






## కరప్షన్ కింగ్ ఆఫ్ ఇండియా

### జగన్‌పై లోకేష్ తీవ్ర విమర్శలు

### మోడీకి టీడీపీ భయం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ వెకాపా అధినేత, ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కరప్షన్ కింగ్ ఆఫ్ ఇండియా'గా ఖ్యాతి గాంచిన వ్యక్తి, 13 కేసుల్లో ఏ1, కండిషనల్ బెయిల్‌పై బయట ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతేగాక, జగన్ పార్టీలోని నేతలంతా మర్డర్లు, కిడ్నాపులు, అత్యాచారాలు, భూకబ్జాలు, ఎర్రచందనం స్మగ్లింగ్, బెట్టింగ్, దోపిడీ లాంటి అన్ని నేరాల్లో ఉన్నారని తీవ్రమైన ఆరోపించారు నారా లోకేష్. ఇంత చరిత్ర ఉన్న ఆ వ్యక్తి ఏపీలోని నేరాల గురించి మాట్లాడతారంటూ జగన్మోహన్ రెడ్డి నుద్దేశించి లోకేష్ వ్యాఖ్యానించారు. జగన్ తండ్రి హయాంలో ఉన్న క్రైమ్ రేటును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉక్కుపాదంతో అణచివేశారని లోకేష్ ట్విట్టర్ వేదికగా చెప్పారు. టీడీపీ అంటే కేంద్రానికి భయం ఇది ఇలా ఉండగా, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి టీడీపీని చూస్తే భయమని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చూస్తే లోకువ అని అన్నారు. ఎందుకంటే వారిపై 12 ఛార్జీషీట్లు ఉన్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధీమా ఏంటి? ఐదుకోట్ల మంది మనోభావాలతో ఆడుకుంటున్నారు' అని చంద్రబాబు ప్రశ్నించారు.

జగన్ పార్టీ డ్రామాలు..

సోమవారం విజయనగరం జిల్లా లక్కవరపు కోట మండలం జమ్మాదేవిపేటలో గ్రామదర్శినిలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. వైసీపీ నేతలు ఎన్నో డ్రామాలు ఆడుతున్నారని, ఢిల్లీలో మోడీ కాళ్లు పట్టుకుంటున్నారని ఆరోపించారు. కష్టపడి చేసింది శాశ్వతమని, అవినీతితో సంపాదిం చింది అశాశ్వతమని చంద్రబాబు అన్నారు. ధర్మంగా సంపాదిం చాలని హితవు పలికారు. మనకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిం చేందుకు నవనిర్మాణ దీక్ష చేసినట్లు చంద్రబాబు చెప్పుకొచ్చారు. జూన్ 2న తెలంగాణలో ఉత్సవాలు చేసుకున్నారు, కాని మనం చేసుకోవడానికి వీల్లేదని.. మనం నష్ట పోయాం.. ఐదుకోట్ల ప్రజల్లో చైతన్యం కోసమే దీక్ష చేశానని చెప్పారు.

## శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి చరిత్ర



మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి పేరుతో వెలసిన గ్రామం సంస్థానాధీశుల పరిపాలనకు నిలయమై 18వ శతాబ్దంలో లింగభూపతి మహారాజు కుమార్ కృష్ణభూపతి మహారాజు పాలనలో అలరారింది. ఈ గ్రామానికి పాడేరు ఏజెన్సీతో అనుబంధం వుంది. ఏజెన్సీ దేవతగా వెలసిల్లింది. ఈ అమ్మవారి పండుగ నెల రోజుల పండుగ. ........................ వార్త 4లో....





# నూతనంగా మూడు తహశీల్దార్ కార్యాలయాల ప్రారంభించిన ముఖ్యమంత్రి



విశాఖపట్నం : విశాఖ నగర పరిధిలో నూతనంగా మంజూరు చేయబడిన మూడు తహశీల్దార్ కార్యాలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ప్రారంభించారు. విజయనగరం జిల్లాలో నవనిర్మాణ దీక్ష కార్యక్రమంలో పాల్గొని విజయవాడకు తిరుగు ప్రయాణమయ్యారు. విశాఖ విమానాశ్రయంలో విఐటి లాంజ్‌లో కార్యాలయ శిలాఫలకాన్ని సీఎం ప్రారంబించారు. కేవలం విశాఖ రూరల్, అర్బన్ కార్యాలయాలే ఇప్పటి వరకు రెవెన్యూ సేవలు అందజేచడం వల్ల ప్రజలు, రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో మహారాణిపేట, ములగాడ, గోపాలపట్నం మడలాల తహశీల్దార్‌లుగా కార్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ సేవలను అమలు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ఏ ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయానికి చుట్టూ తిరగడం కాకుండా ఒకే చోట సేవలు పొందే విధంగా ఉంచుతామని, సర్టిఫికేట్ లెస్ విధానాన్ని అమలు చేస్తామని అన్నారు. గత నాలుగేళ్లుగా కష్టించి పని చేసి 10.5 శాతం వృద్ధి చేశామని అన్నారు. ఒకేసారి 15 లక్షల మందితో ఐవిఆర్ఎస్ విధానం అమలు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన నగరంగా, ఆహ్లాదకరమైన నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని రాష్ట్రానికి మంజూరైతే దాన్ని విశాఖలేనే ఏర్పాటు చేస్తామని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. విశాఖ నగరంలో మరిన్ని సినిమా హాళ్లు, వాట అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 50 శాతం మంది విశాఖ నగరంలోనే ఉన్నారని, ఈ సమస్యను గుర్తించి అడిగిన వెంటనే నగరంలో మూడు కార్యాలయాలు ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పివిజిఆర్ నాయుడు మాట్లాడుతూ ఒకేసారి మూడు కార్యాలయాలు ప్రారంభించడం, 50 వేల మందికి పైగా ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం ముఖ్యమంత్రికే దక్కిందని అన్నారు. నగరంలో మూడు తహశీల్దార్ కార్యాలయాలు మంజూరు చేసినందుకు పెదుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, ముఖ్యమంత్రిని సత్కరించారు. రెవెన్యూ యంత్రాంగం సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.







## విభజనతో నష్టపోయిన రాష్ట్రపునర్నిర్మాణానికే నవ నిర్మాణ దీక్ష

### రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

విజయనగరం : విభజనతో అన్ని విధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణమే నవ నిర్మాణదీక్షల ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం ఎల్.కోట మండలం, ఎల్.కోట పంచాయతీ జమ్మాదేవిపేట గ్రామంలో విస్తృతంగా పర్యటించి స్థానిక సీతారామాలయం వద్ద ఉన్న రచ్చబండ వద్ద జరిగిన గ్రామసభలో గ్రామస్తులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలోముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వ సానుకూల దృక్పదం వలన గ్రామాలు పరిశుభ్రంగా మారుతూ గ్రామీణులు సంతృప్తికరంగా జీవించే పరిస్థితి కలుగుతుందన్నారు. రాష్ట్ర విభజన వలన ఎంతో నష్టపోయిన రాష్ట్ర పునర్నిర్మాణానికి గత నాలుగు సంవత్సరాలు అవిరళ కృషి జరుపుతున్నా, 29 మార్లు తగు సాయానికి ఢిల్లీ పర్యటించినప్పటికి కేంద్ర ప్రభుత్వ సహాయ నిరాకరణ దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇక పోరాటమే ధ్యేయంగా ప్రభుత్వం కృత నిశ్చయంతో అభివృద్ధికి పునరంకితమవుతున్నామని అన్నారు. ఇంతటి కష్టంలో కూడా రాష్ట్రం దేశంలో ప్రథమస్థానం పొందాలని, ఐదు కోట్ల తెలుగు ప్రజల మనోభావాలకు అనుగుణంగా దీక్షతో కృషి చేస్తున్నామన్నారు. అందుకనే కేంద్ర ప్రభుత్వం నుండి వైదొలగి గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి ప్రతి పంచాయతీకి నోడల్ అధికారిని నియమించి ఏడు రోజులలో ఏడు కార్యక్రమాలను గ్రామాలలో అమలు చేస్తున్నామని అన్నారు. జమ్మాదేవిపేట గ్రామం మండలంలోనే శతశాతం మరుగుదొడ్లు ఉన్న గ్రామంగా ప్రకటించబడి వినియోగించడం సంతోషదాయకమన్నారు. మౌళిక సదుపాయాలు అందించడమే కాక గ్రామీణుల వార్షికాదాయం పెంచుటకు కృషి చేస్తున్నామని అన్నారు. ముఖాముఖి కార్యక్రమంలో గ్రామ నోడల్ అధికారి వి.నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో 1318 మంది జనాభా ఉన్నారని, గ్రామంలో 353 గృహాలు ఉన్నాయని, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు మొత్తం 199 మందికి పించన్లు అందిస్తూ 90 శాతం లక్ష్యం సాధించామని అన్నారు. ఇందుకై 2లక్షల 19వేల రూపాయలు నెలనెలా చెల్లిస్తున్నామని అన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి



గర్భిణలకు సీమంతలు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ప్రజలందరికి ప్రభుత్వ కార్యక్రమాలు చేరవేసే విధంగా అధికారు లందరూ వినియోగించాలని ఆర్డీవో కె.సూర్యా రావు అన్నారు. సోమవారం అకస్మాత్తుగా మెప్మా కార్యాలయంలో జరుగుతున్న నవనిర్మాణ దీక్షలను ఆయన సందర్శించారు. అప్పటికే కార్యక్రమాలన్ని ముగిసిపోవడంతో ఆటల్లో విజేతలైన మెప్మా సిఆర్‌పి లలిత, షేక్ రోజాకు బహుమతులు అందజేశారు. అదే విధంగా గర్భిణీలకుసీమంతాలు నిర్వహించారు. బొడ్డేపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రుత్తల చినరమణ, 10, 14 వార్డు కౌన్సిలర్లు రేవు నళినికుమారి, రెడ్డి అప్పలనాయుడు, ఆడారి రమణమ్మ పాల్గొన్నారు.

### అధికార పార్టీలో గుబులు రేపుతున్న

## పవన్ ఉత్తరాంధ్ర పర్యటన..



విజయనగరం జిల్లా: జనసేన అధినత పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన అధికార పార్టీ నేతల్లో గుబులు రేపుతోంది. పవన్ ప్రభుత్వంపై ఎక్కుపెడుతున్న విమర్శనాస్త్రాలు టీడిపి నాయకులను ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ప్రతిపక్ష నేత జగన్ ఆరోపణలకంటే పవన్ విమర్శలు ప్రభుత్వానికి ఎక్కువ నష్టాన్ని కలిగించేవిగా ఉన్నాయని టీడిపి నేతలు నిర్ధారిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా పవన్‌ను కట్టడి చేయాలని ప్రణాళిక రచిస్తున్నారు టీడిపి నేతలల.

పవన్‌పై టీడీపీ నేతల భిన్న స్పందన!

అధికార పార్టీని కలవర పెడుతున్న పవన్ ఉత్తరాంధ్ర పర్యటన.. ప్రజాపోరాట యాత్ర పేరుతో జనసేనాని పవన్ కళ్యాణ్ మొదలుపెట్టిన యాత్ర అధికార టీడీపీ గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తోంది. సాక్షాత్తూ తెలుగుదేశం నేతలు పవన్ ప్రభావంపై తర్జనభర్జనలు పడుతున్నారు. పవన్ కళ్యాణ్ తన రాజకీయ యాత్రకు ఉత్తరాంధ్రను ఎంచుకోవటం వెనకే పక్కా వ్యూహం ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫోకస్ అంతా అమరావతి, పోలవరం, పట్టిసీమ జపం తప్ప వేరే అంశాలేమీ మాట్లాడటం లేదనే అంశాలను పవన్ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లగలుగుతున్నారు. ఏదో ఆయా జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడి అంశాలు ప్రస్తావించటం తప్ప.. అభివ ృద్ధి వికేంద్రీకరణ దిశగా ద ృష్టి సారించటం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. ఈ అంశాన్ని పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయిలో వాడుకుంటున్నట్టు తెలుస్తోంది.

పవన్ ఆరోపణలకు ప్రజలనుండి సానుకూల స్పందన..

శ్రీకాకుళం జిల్లాలో కానీ.. ప్రస్తుతం పవన్ పర్యటన సాగుతున్న విజయనగరం జిల్లాలోనూ పూర్తిగా 'స్థానిక అంశాల'పైనే ఫోకస్ పెట్టి సర్కారు ఇరకాటంలో పెడుతున్నారు. పవన్ అధికార పార్టీని విమర్శిస్తున్నతీరు, ఎంచుకుంటున్న అంశాలు, ప్రశ్నిస్తున్న విధానం ఉత్తరాంధ్ర ప్రజానీకానికి బాగా కనెక్టు అవుతున్నాయి. ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని పవన్ వివరిస్తున్నపుడు ప్రజలు పెద్ద యెత్తున స్పందిస్తున్నారంటే ఆయన ఉపన్యాసాలను ప్రజలు ఎలా ఆదరిస్తున్నారో అర్థం అవుతోంది. ముఖ్యంగా లోకేష్ శాఖలో జరుగుతున్న రాజకీయ తతంగం, ముఖ్యమంత్రి విలాసాలకు ఖర్చుపెడుతున్న ప్రజాధనం, ఇసుక మాఫియా తదితర అంశాల పైన పవన్ మాట్లాడుతున్న విధానం ప్రజల చేత కేరింతలు కొట్టిస్తోంది.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ రైతులు తెలివైన రైతులు

అనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం ఉద్ఘాటించారు. అందరికీ అన్నం పెట్టే రైతు క్షేమంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. తాను తెలంగాణ రైతును అని గర్వంగా చెప్పుకునే స్థితికి మనం చేరుకోవాలని సూచించారు. రైతులు అందరూ సంఘటితమవ్వాలి. సంఘటితమవడంలో ఉన్న శక్తి రైతులకు తెలియాలని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రైతులు మంచి రైతులుగా.. తెలివైన రైతులుగా మారాలని కోరుకుంటున్నానని సీఎం తెలిపారు. మనం తెలివిగా వ్యవసాయం చేయాలి. పంటల సాగుపై రైతులకు ఏఈవోలు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పండించిన ప్రతి పంటకు మంచి రాబడి వచ్చేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. పంటల కాలనీలను రాబోయే రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు ఉన్నాయో అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఎకరంలో.. ఏ గుంతలో ఏ పంట ఉందో మనకు తెలియాలి. ఫలితంగా రాష్ట్రంలో ఏ పంట దిగుబడి ఎంత వస్తుందో మనకు తెలుస్తుందని సీఎం పేర్కొన్నారు.

## న్యాయం చేయమని ఎన్నోసార్లు అడిగా..

పరిస్థితికి వచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ డ్రామా ఆడుతోందని. అది మామూలు డ్రామా కాదని, అందరి చెవుల్లో పువ్వులు పెట్టాలని అనుకుంటోందని, చివరికి అందరం కలిసి పువ్వులు వైసీపీ చెవులో పెట్టే రోజు దగ్గర్లోనే ఉందని చంద్రబాబు అన్నారు. వైసీపీ నేతలు ప్రధాని వద్దకు పోయి విశ్వాసం ప్రకటిస్తారని, బయటకు వచ్చి అవిశ్వాసం గురించి మాట్లాడతారని చంద్రబాబు మండిపడ్డారు. కేంద్రంపై వైసీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి దేశంలో ఏ ఒక్క పార్టీ కూడా మద్దతు ఇవ్వలేదని ఆయన అన్నారు. టీడీపీ అవిశ్వాస తీర్మానం పెడితే వంద మంది ఎంపీలు స్వచ్ఛంధంగా వచ్చారంటే అదే తెలుగుదేశం పార్టీ విశ్వాసనీయత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టీడీపీ ఏ సమస్యపైనైనా పోరాటం చేస్తుందని, పారిపోయే సమస్యే లేదని ఆయన స్పష్టం చేశారు. ఆ పార్టీలకు ధైర్యం ఉంటే బీజేపీ, మోదీపై పోరాటానికి ముందుకురావాలని పిలుపు ఇచ్చానని.. అయినా వారు స్పందించలేదని, ఇప్పుడు రాజీనామాల డ్రామా ఆడుతున్నారని, ఎవరి కోసం ఈ డ్రామాలని సీఎం ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా బీజేపీతో కలిసి పోటీ చేసిన వ్యక్తులను చిత్తు చిత్తుగా ఓడించాలని చంద్రబాబు ప్రజలకు పిలుపు ఇచ్చారు. కేంద్రం, వైసీపీలు కలిసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రతీ శుక్రవారం బోనులో నిలబడే వ్యక్తి బయటకు వచ్చిన వెంటనే చంద్రబాబును తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. దొంగలెక్కలు రాయడంలో నేర్పరి అయిన అలాంటి వ్యక్తి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బిజెపికి మద్దతుగా పవన్, జగన్ వ్యవహరిస్తూ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నారని ఆరోపించారు. తెలుగు దేశం ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటుంద న్నారు. పుట్టిన బిడ్డ నుండి, చనిపోయే వయస్సులో ఉండే పెద్దవారి వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

### జమ్మాదేవి పేటకు సి.ఎం వరాల జల్లు:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మాదేవి పేట గ్రామానికి వరాల జల్లు కురిపించారు. నవ నిర్మాణ దీక్షలో భాగంగా విజయనగరం జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎల్.కోట మండలం జమ్మాదేవి పేటలో గ్రామ దర్శినిలో పాల్గొని రావి చెట్టు క్రింద గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో స్థానిక సర్పంచ్ ఈశ్వర రావు అభ్యర్ధన మేరకు ముఖ్య మంత్రి ఆ గ్రామానికి వరాలు అందించారు. శిథిలావస్థలో ఉన్న రామ కోవెల మరమ్మత్తులు, అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేసారు. గ్రామంలో సామాజిక భవనంపై మరో రెండస్తులు నిర్మించి వివాహాది శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవటానికి వీలుగా భవనాన్ని అభివృద్ధి చేయటానికి మరో రూ.50 లక్షలు ప్రకటించారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ. 15 లక్షలు మంజూరు చేసారు. ప్రాథమికోన్నత పాఠశాల భవనం మరమ్మత్తులకు, ప్రహరి గోడకు రూ. 10 లక్షలు మంజూరు చేసారు. ఈ పనులను గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలోని నందీశ్వర గుడి వద్ద, బి.సి. కాలనీలో ఒక్కొక్కటి రూ.10 లక్షలుతో రెండు సామాజిక భవనాలు నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రంగరాయపురంకు తారు రోడ్డు మంజూరు చేసారు. క్రిస్టియన్ శ్మశానవాటిక నిర్మాణానికి తగు చర్యలు తీసుకొని ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జమ్మాదేవి పేటలో ఇంటింటి కొళాయిలు వేయించాలని గ్రామస్తులు కోరగా ముఖ్యమంత్రి స్పందిస్తూ. త్వరలోనే ఇంటింటి కొళాయిలు కార్యరూపం దాలుస్తాయని హామీ ఇచ్చారు. కొత్తవలస మండల మంగలపాలెంలో నీరు త్రాగటానికి పనికిరాకుండా వుందని, త్రాగు నీటి సమస్య ఉందని ఆ గ్రామస్తులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి స్పందిస్తూ వెంటనే కలెక్టర్ ను విచారించి నివేదిక అందించాలని, అక్కడ ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చెయ్యాలని సూచించారు. కే.సి.పి. సంస్థ కోసం భూములు తీసుకున్నారని, అయితే ఆ సంస్థ ఆ భూములను అమ్ముకున్నారని కొంతమంది చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి నివేదిక అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### అచంచల విశ్వాసం.. దృఢసంకల్పంతో విజయం తథ్యం

అచంచల విశ్వాసం దృఢసంకల్పంతో విజయం తథ్యమని రోటరీక్లబ్ సెంట్రల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ అన్నారు. ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తోటపాలెం శ్రీ వెంకట భవానీ మెమోరియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శాశ్వత ఆనందాన్ని లభింపచేసే ఉన్నత విలువలు గల సంస్కార విద్య యువతకు గొప్ప భవిష్యత్తును ఇస్తుందని స్వామి వివేకానందుడు చెప్పిన విషయాన్ని ఎన్నడూ మరువరాదు అని అన్నారు. ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణలు రెండు నెలల పాటు ఇంగ్లీషు, సంగీతం, వేదగణితము, నృత్యంలో శిక్షణ పొందిన 60 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలను ప్రదానం చేసారు. ఈ సమావేశంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి, పాఠశాల కరస్పాండెంట్‌లు కె.రాధ, బి.కృష్ణ, ప్రముఖ కొరియోగ్రఫర్ బెల్లాన రాజు, వర్ధమాన గాయకులు ఆర్ సంగీత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణానికి చర్యలు



వెంకటగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ సామూహిక గృహ సముదాయ నిర్మాణా లను త్వరితగతిన వెంకటగిరిలో చేపడతా మని మంత్రి నారాయణ తెలిపారు. ఇళ్లకు కేటాయించిన స్థలం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ప్రస్తుతం స్థలం న్యాయ స్థానంలో ఉందన్నారు. త్వరలో పరిష్కారమవు తుందన్నారు. ఇక్కడ 3,500 మందికి ఇళ్లు కచ్చితంగా నిర్మించి నిర్మిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చుతామన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్య మన్నారు. లబ్ధిదారులు వివరాలు కూడా సేకరిం చడం జరిగిందన్నారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో ఇక్కడ గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఏఎంసీ రాజేశ్వర రావు, పుర అధ%రి%యక్షురాలు దొంతు శారద, ఓఎస్డీ పెంచలరెడ్డి, డీఎస్పీ రాంబాబు, తెదేపా నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 117 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 117 ఫిర్యాదులు అందాయి. చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 117 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 43 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 5, నాలుగవ జోన్‌కు సంబంధించి ఆరు, ఐదవ జోన్‌కు సంబంధించి 58, ఆరవ జోన్‌కు సంబంధించి 5 ఫిర్యాదులందాయి.

వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబం ధించి 21, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 14 , ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 28, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగానికి సంబంధించి నాలుగు, డిప్యూటి ఎడ్యూకేషన్ విభాగానికి సంబంధించి ఒకటి, యుసిడి విబాగానికి సంబంధించి 5, ఎఓ (డి అండ్ ఎ) విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 26, ఇతరులకు సంబంధించి 17 పిర్యాదులు అందాయి.




**కాంట్రాక్టర్లు కట్టిన ధరావత్ 25 శాతం లయబిలిటీ పీరియడ్ (2సం॥) అయిన తరువాత నేరుగా కాంట్రాక్టర్ యొక్క అకౌంట్‌కు జమ చేయాలని ఉత్తర్వులను ఇచ్చి అమలు జరపాలని మొట్టమొదటిసారిగా జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఈ నూతన విధానాన్ని అమలు పరిచారు. అందువలన కృతజ్ఞతలు తెలిపిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు టి.వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొంప చంద్రమౌళి, ఉపాధ్యక్షులు, సాధూరావు, వీరభద్రరావు, పి.వి.సత్యం, నారాయణరావు, అడ్వైజర్ షేక్ సిలార్, పిల్లా సూరిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సనపల వర ప్రసాద్, వైఇవి ప్రసాద్, వై.వి.రత్నం, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.**

# ఆసెట్ ప్రవేశాలు ప్రారంభం

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



**విద్యార్థులకు స్క్రాచ్ కార్డులు అందిస్తున్న వీసీ నాగేశ్వర రావు**

ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ కోర్సుల్లో, సమీకృత కోర్సుల్లోప్రవేశాలకు నిర్వహిస్తున్న ఆసెట్, ఆఈట్ ప్రవేశాల సర్టిఫీకేట్ల పరిశీలన సోమవారం ప్రారంభమైంది. ఏయూ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కేంద్రంలో నిర్వహిస్తున్న సర్టిఫీకేట్ల పరిశీలనను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ప్రారంభించారు. ర్యాంకులు సాధిం చిన విద్యార్థులకు స్క్రాచ్ కార్డులను అందజేశారు. కౌన్సెలింగ్ కేంద్రంలో విద్యార్థులకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల సందేహా లను స్వయంగా తెలుసుకుని సమాధానమిచ్చారు. కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రవేశాల సంచాలకులు ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య కూడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలి



విశాఖపట్నం : ఏపీ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ స్టాప్‌నర్సుల సమా వేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ జి.దయామణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయామణి మాట్లాడుతూ కాంట్రాక్టు స్టాప్‌నర్సుల ఎంతో ఒత్తిడితో ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు స్టాప్‌నర్సులకు వివిధ స్కీములలో వివిధ రకాలుగా జివోనెం. 27లో పొందుపర్చడం వలన వారికి తీవ్ర అన్యా యం జరిగినది. ఈ వేతనాలను సవరించి ఒకే వేతనాన్ని అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ స్టాప్ నర్సులను రెగ్యులర్ చేసేవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లా యీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.సత్యన్నారాయణ, ప్రధాన కార్యదర్శి కె.జగన్‌మోహన్, కార్యదర్శి రాధ బెహర, ఎన్.హెచ్.ఎం జిల్లా అధ్యక్షులు టి.శ్రీలక్ష్మి, ఎస్.ఎన్.సి.యు నాయకులు రామప్రసాద్, ఆర్.శంకర్రావులు పాల్గొన్నారు.

# టోల్‌గేట్ ఫీజులు రద్దు చేయాలి

**- ఎన్ఏడి ఫ్లైఓవర్ నిర్మాణం ప్రజలకు భారం కారాదు**
**- 'స్వాతి' ప్రమోటర్స్ ఛైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి**



విశాఖపట్నం : ఎన్ఏడి ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం పూర్తి అయ్యేవరకు షీలానగర్ వద్ద టోల్‌గేట్ పీజులను రద్దు చేయాలని పర్యావరణ ప్రేమికులు స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. దశాబ్ధాల కాలంగా ఎదురు చూస్తున్న ఈ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావడం అభినంద నీయమన్నారు. అలాగే ఈ వంతెన నిర్మాణ కాలంలో ప్రజలకు ఇబ్బంది-భారం మోపడం కూడా సరికాదన్నారు. ఎన్ఏడి మీదుగా ప్రయాణించేవారికి పోలీసులు, జీవియంసి యంత్రాంగాలు దారి మళ్ళించిన వాహనాల రాకపోకలు అసౌకర్యాన్ని, అదనపు ఆర్థిక భారంగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి గాజువాక తదితర ప్రాంతాల నుండి షీలానగర్ మీదుగా వచ్చిపోయే వాహనదారులకు టోల్‌గేట్ ఫీజు ప్రతిబంధకంగా మారిందన్నారు. ఎన్ఏడి వంతెన నిర్మాణం పూర్తి అయ్యేంత వరకూ టోల్‌గేట్ ఫీజును రద్దు చేసేలా ప్రభుత్వం సంబంధిత చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. దీనివల్ల ప్రజలకు ఉపశమనం లభించగలదని ఆయన ఆశించారు.

# గీతం ఆర్కిటెక్చర్ కోర్సులో ప్రవేశాలు

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ద్వారా నిర్వహిస్తున్న ఐదేళ్ల బిఆర్క్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ డైరక్టర్ ప్రొఫెసర్ మెహన్ తెలిపారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష "నాటా" లో ఉత్తీర్ణత సాధించిన వారు లేదా జెఇఇ-మెయిన్ పరీక్షల్లో పేపర్-2 ఉత్తీర్ణత సాధించిన వారు తమ ర్యాంకు కార్డులతో స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను సంప్రదించవచ్చునన్నారు.బిఆర్క్‌తో పాటు ఎమ్ఆర్క్ సస్టైనబుల్ ఆర్కిటెక్చర్ కోర్సులో సైతం అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గల వారు స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను సంప్రదించాలని సూచించారు.

## సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**గంకల అప్పారావు**

మాధవధార : తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యాక్షులు, రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అన్నారు. సోమవారం 37వ వార్డు ఇందిరానగర్ -1లో కమ్యూనిటి హల్‌లో నవ నిర్మాణ దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరితో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్షిలు శ్రవించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. అటువంటి నాయకుని అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సివో దుర్గాప్రసాద్, వార్డు శానీటరి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, పొదుపు సంఘూల మహిళాలు పాల్గొన్నారు.

## భీమునిపట్నం జోనల్ ఏరియాలో నవనిర్మాణ దీక్ష



భీమునిపట్నం : జోనల్ ఏరియాలో నవనిర్మాణ దీక్ష లో బాగం లోఈ రోజు భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు ఆద్వర్యం లో ఎగువపేట కమ్యూనిటి హల్, తోట వీధి కళ్యాణ మండపం లలో ప్రభుత్వం వారు నిర్దేశించిన రైతు సంక్షేమ ఆహార భద్రత విషయమై చర్చించారు.ఈ కార్య క్రమంలో గంటా ప్రతినిధి చిక్కాల విజయ బాబుభీమిలి డివిజన్ టి.డిపి పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు,లు హాజరు అయ్యారు ,సదరు కార్యక్రమం లో కొత్తగా విడుదల చేసిన సామాజిక బద్రత పించన్లు అందచేసారు. ఇందులో పి.యోగి, ఎం.సంజీవ్, గిడుతూరి శ్రీనివాసరావు, జోనల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 12 న సింహాచలం గ్రామ దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ

సింహాచలం : శ్రీ సింహాద్రి అప్పన్న సోదరీ పంచగ్రామల ప్రజల ఆరాధ్యదేవత శ్రీ శ్రీ శ్రీ పైడి తల్లమ్మ అమ్మవారి పండుగ జూన్ 12 న జరగనుంది మొదట అనుకున్న ప్రకారం 5 వ తారీకున జరగవలసి ఉండగా అమ్మవారి పూజారి వంశస్థులు మరియు అడివివరం గ్రామదేవతల ఉత్సవ కమిటీ అద్యక్షుడు లండ వెంకట రమణ కుటుంబంలో అసౌచం కారణముగా పండగ వాయిదా పడిన విశయం విదితమే పండితులతో చెర్చించిన పిదప 12 వ తారీకున పండుగ జరుపు టకు ఎటువంటి అవాంతరం లేదని కనుక పండుగ జరుపుటకు సమ్మతం తెలిపుతున్నామని లండ వెంకటరమణ తెలిపారు కనుక 5 వ తారీకున ముత్యాలమ్మ పండుగ 6 వ తారీకునుంచి పైడి తల్లమ్మ గటములు తిరుగుట 11 వ తారీకున అమ్మవారి తొలేళ్లు ఉత్సవం 12 న పైడితల్లమ్మ పండుగ మహోత్సవం అని తెలిపారు.

## 72వవార్డు అడివివరంలో నవనిర్మాణ దీక్ష



సింహాచలం : 72వ వార్డు పరిది అడివివరంలో టిడిపి నవ నిర్మాణ దీక్ష 3 వరోజైన వ్యవసాయం అనుబంద రంగాలు మరియు ఆహార భద్రత పై కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు నాయకులు అధికారులు పాల్గొనగా జోనల్ కమిషనర్ సత్యన్నారాయణ ఏ పి డి ప్రసాద్ గార్లు హాజరై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. వ్యవసాయం అను బంధ రంగాలు ఆహారభద్రత పై రాష్ట్రపభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమలు వ్యవసాయంకి ఇస్తున్న ప్రాధాన్యత గురించి వివరించారు కొందరు మహిళలు సమస్యలు లేవనెత్తగా అదికారులు సమస్యలను రికార్డు చేసుకుని త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు ప్రెశిడెంట్ కర్రి అప్పలస్వామి 72 వ వార్డు ప్రెశిడెంట్ పి వి నరసింహం జన్మభూమి కమిటీ సబ్యులు నరావాల అప్పారావు లొడగల లక్ష్మి మేకా కాసు గోపాల్ టిడిపి నాయకులు లండ శ్రీనివాస్ కొలుసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివియంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800- 4250- 0009) కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్.వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి మూడు, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవజోన్‌కు సంబంధించి మూడు, అనకాపల్లి జోన్‌కు సంబం ధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధి కారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## ఉత్తర నియోజకవ వర్గం ఆత్మీయ సమావేశం

మాధవధార : ఇండియా ప్రజా బంధు పార్టీ అద్వర్యంలో ఉత్తర నియోజకవ వర్గం అత్మీయ సమావేశం జాతీయ రహదారిలో ఉన్న కేరళ కళా సమితి కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మాజి పిసిసి సంయుక్త కార్యదర్శి బొగ్గు శ్రీనువాసరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇండియా ప్రజా బంధు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫిల్ మాట్లాడుతూ దళితులకు సమాన హక్కులు కల్పిండంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు విఫలం అయ్యాయని అన్నారు. రాజకీయాలలో దళితులను అనగతొక్కుతున్నారని అన్నారు. ఇప్పటికి దళితులను గ్రామీణా ప్రాంతాలలో అంటరానితం వారిగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. అగ్రరాజ్య కులస్థుల చేతుల్లో దళితులు నలిగిపోతున్నారని అన్నారు. అదేవిదంగా పని ప్రదేశాలలో దళితులను హింశకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఎన్నో యేళ్ళ నుండి దళితులు వివిద పార్టీల జెండాలను మొయ్యడమే గాని ఇప్పటి వరకు దళితులకు అధికారం ఇవ్వలేదని అన్నారు. ఇండియా ప్రజా పార్టీ అధికారంలోకి వస్తే దళితులకు పూర్తిగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా బొగ్గు శ్రీను రాజకీయ భవిష్యత్తుకు పూర్తిగా తమ పార్టీ పూర్తి సహయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న భీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన, భీమిలి15వవార్డు కుమ్మరిపాలెం కు చెందిన కనకల గురునాధ్ భార్య రమణమ్మకు చంద్రన్నభీమా రూ. 5లక్షలు కాగా తక్షణ సహాయం రూ.5వేలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు అందజేశారు. అనంతరం నూకరాజు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇంక ఔ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, యోగి,మారోజు సంజీవ్ కుమార్, ,జి.పోలిరాజు, గిడుతూరి.శ్రీనివాసరావు 15వవార్డు జన్మభూమి కమిటీ సభ్యులు గూడపురాజు,మురళి,కుప్పిలి దుర్గా, భీమామిత్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**అనకాపల్లి : ఇటీవల జిల్లా సేవా దళ్ ఛైర్మన్‌గా ఎన్నికైన బవులువాడ, మాజీ సర్పంచ్ గెంజి సత్యారావును స్ధానిక వైఎంఎ హాలులో సత్కరిస్తున్న యువజన కాంగ్రెస్ సేవాదళ్ ప్రతినిధులు వేగి వెంకటేష్, కోరిబిల్లి పరి, దాసరి సంతోష్, బుద్ధ కిషోర్, సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.**

## అన్నపూర్ణ అక్షయపాత్ర ద్వారా అన్నదానం



నర్సీపట్నం : అన్నపూర్ణ అక్షయపాత్ర పేరుతో నర్సీపట్నం మరిడిమాంబ దేవాలయం వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ అన్నదానంలో అనాధ ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గనడం వల్ల సంతృప్తి ఇస్తుందని పద్మావతి చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న తనయుడు చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.


# విజయభాను

## సంపాదకీయం

### సమస్య అడుగుదూరంలో

హింసాగ్ని రగులుతున్నప్పుడు మండుటెండలో చిరుజల్లులా ఒక శాంతి వచనం కొంత ఊరట కలిస్తుంది. ఇప్పుడు కల్లోల కశ్మీరానికి కేంద్ర ప్రభుత్వం చర్చల ప్రతిపాదన కూడా శాంతిబాటలో ఒక అడుగైనా పడుతుందనే ఆశను పుట్టిస్తున్నది. కశ్మీర్ సమస్యపై హురియత్ కాన్ఫరెన్స్‌తో మాట్లాడటానికైనా తాము సిద్ధమని కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇటీవల ప్రకటించడం ద్వారా చొరవ చూపడం హర్షణీయం. పవిత్ర రంజాన్ మాసంలో భద్రతాదళాలు మిలిటెంట్ వ్యతిరేక కార్యకలాపాలను చేపట్టవని హోంమంత్రిత్వ శాఖ ఈ నెల పదహారవ తేదీన ప్రకటించండం ద్వారా చర్చలకు సానుకూల పరిస్థితిని సృష్టించుకునే ప్రయత్నం చేసింది. ఈ కాల్పుల విరమణ ప్రకటన తర్వాత కూడా కొన్ని హింసాయుత ఘటనలు చోటుచేసుకున్నాయి. పాకిస్థాన్ సరిహద్దు అవతలినుంచి దాడులు సాగిస్తున్నదని కేంద్రం ఆరోపిస్తున్నది. ఈ ఇటువంటి హింసాఘటనలున్నప్పటికీ, కేంద్ర సానుకూలంగా ఉందనే సందేశం మాత్రం కశ్మీర్‌లోని భిన్నవర్గాలకు చేరింది. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కూడా రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటన పట్ల హర్షం వ్యక్తంచేశారు. హురియత్ కాన్ఫరెన్స్‌లోని కొందరు చర్చల పట్ల సుముఖత వ్యక్తం చేశారు. హుర్రియత్ వర్గాలలో కొన్ని పాకిస్థాన్ అనుకూలత కలిగి ఉండటం వల్ల ఏకాభిప్రాయం అంత తొందరగా ఏర్పడకపోవచ్చు. కొద్దికాలం కిందట కశ్మీర్ వ్యవహారాలపై సంధానకర్తగా కేంద్రం నియమించిన మాజీ ఐబీ చీఫ్ దినేశ్‌శర్మ కొన్ని సూచనలు చేశారు. కశ్మీరీల రోజువారీ సమస్యలను పరిష్కరించడంతోపాటు, హురియత్‌తో చర్చలు జరుపాలని సూచించారు. కేంద్రం ఇటీవల భిన్నవర్గాలతో జరిపిన సంప్రదింపులలో కూడా చర్చలు జరుపాలనే సూచన బలంగా వినిపించింది. దీంతో కేంద్రం రంజాన్ మాసం సందర్భంగా కాల్పుల విరమణతో చర్చల వైపు సాగడానికి ఒక ముందడుగు వేసింది. కశ్మీర్‌లో సంక్షోభానికి స్థానిక పరిస్థితులకు తోడు, విదేశీ శక్తుల ప్రమేయం కూడా ఉందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అభిప్రాయపడుతున్నది. ఒకవైపు కశ్మీర్‌లో చర్చలు ఆరంభిస్తూ నే, పాకిస్థాన్‌ను కూడా ఏదో మేర దారికి తేవాలనే ఉద్దేశం ఉన్నది. అయితే కశ్మీర్ సమస్య మన దేశం అంతరంగిక విషయమైనందు వల్ల పాకిస్థాన్ ప్రమేయాన్ని ఆమోదించదు. అందువల్ల రాజ్‌నాథ్‌సింగ్ హుర్రియత్‌తోపాటు, పాకిస్థాన్‌తో చర్చిస్తామనడం కొంత అయోమయానికి దారితీసింది. కానీ ఆయన కశ్మీర్‌పై పాకిస్థాన్‌తో చర్చలకు సిద్ధమని అంటున్నారనే అభిప్రా యం కూడా ఏర్పడ్డది. కానీ ఇరువర్గాలకు చర్చ ల ప్రతిపాదన చేస్తూనే ఆయన తన వైఖరిని స్పష్టంచేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేండ్లయిన సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ ఒక టీవీ చానెల్‌కు, ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో హుర్రియత్‌తోపాటు, పాక్‌కు కూడా చర్చల ప్రతిపాదన చేశారు. హురియత్ చర్చలకు సిద్ధపడితే మేం కూడా ఎవరితోనైనా చర్చించడానికి సిద్ధమని అయన అన్నారు. పాకిస్థాన్ చర్చలకు వచ్చినా మేం సిద్ధమే అని కూడా ఆయన అన్నారు. కశ్మీర్ విషయంలో పరాయి జోక్యాన్ని ఆయన అంగీకరించలేదు. హుర్రియత్‌తో చర్చలు కూడా రాజ్యాంగానికి లోబడి ఉంటాయని స్పష్టంచేశారు. కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వాన్ని ఆమోదించబోవని ఆయన అన్నా రు. కశ్మీర్‌పై పాకిస్థాన్‌తో ఏనాటికీ చర్చించడం, మేం ఎవరి దయపై ఆధారపడం అన్నారు. రాజ్‌నాథ్‌సింగ్ తర్వాత విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌కు సంబంధించి మరింత స్పష్టమైన ప్రకటన చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్నంతకాలం ఆ దేశంతో చర్చల ప్రసక్తి లేదని అన్నారు. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాకిస్థాన్‌తో చర్చలకు సిద్ధమనే ప్రతిపాదన చేయడం వెనుక రెండు అంశాలున్నాయి. ఒకటి కశ్మీర్‌లో పాకిస్థాన్ కార్యకలాపాలకు అడ్డుకట్టవేయడం. రెండవది ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకున్నట్టయితే, కశ్మీర్‌లో జోక్యాన్ని అరికట్టడానికి మార్గం ఏర్పడుతది. పాకిస్థాన్ ఇటీవలే గిల్గిట్ బాల్టిస్థాన్ ప్రాంత (ఆక్రమిత కశ్మీర్‌లో కొంత భాగం) స్వయం ప్రతిపత్తిని దెబ్బకొట్టే చర్యలను చేపట్టింది. చైనా పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ ఏర్పాటు ప్రతిపాదన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నదని భావిస్తున్నారు. ఈ ప్రాంతం అఫ్ఘానిస్థాన్, చైనా సరిహద్దుల్లో ఉన్నది. పాకిస్థాన్ రాజకీయాల్లో ఇటీవలికాలంలో మార్పు కనిపిస్తున్నది. ప్రజా ప్రభుత్వాన్ని నామమాత్రం చేసి, సైన్యం పట్టు బిగించింది. పరోక్షంగా సైనికపాలన సాగుతున్నది. ఉగ్రవాద అనుకూల, వ్యతిరేకశక్తుల మధ్య కేంద్రీకరణ సాగుతున్నది. ఉగ్రవాదాన్ని ఇంకా సహించడం పాకిస్థాన్‌కు ప్రమాదకరమనే మాట వినపడుతున్నది. ఈ ఉగ్రవాద వ్యతిరేక శక్తుల మద్దతును కూడగట్టాలని భారత్ ప్రయత్నించవచ్చు.

## రాందేవ్ బాబా మద్దతు కోరిన అమిత్‌షా



న్యూఢిల్లీ: యోగా గురువు రాందేవ్ బాబాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా సోమవారంనాడిక్కడ కలుసుకున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి మద్దతివ్వాలని రాందేవ్‌ను అమిత్‌షా కోరారు. బీజేపీ చేపట్టిన 'కాంటాక్ట్ ఫర్ సపోర్ట్' (మద్దతు కోసం సంప్రదించడం) కార్యక్రమంలో భాగంగా రాందేవ్‌ను షా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ '2014 ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతిచ్చిన వారినందరినీ మేము కలుస్తున్నాం. తాము సాధించిన విజయాలు, చేసిన పనులు తదితరాలను వారికి వివరిస్తున్నాం. 2019లోనూ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని షా తెలిపారు. రాందేవ్ బాబాను కలవడమంటే లక్షలాది మంది ప్రజలను (ఆయన అనుచరులు) కలవడమేనని, వచ్చే ఎన్నికల్లో తమ మద్దతుంటుందని ఆయన హామీ ఇచ్చారని వివరించారు. కాగా, మోదీ నాయకత్వాన్ని, గత నాలుగేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను రాందేవ్ బాబా ఈ సందర్భంగా ప్రశంసించారు. దేశాన్ని మోదీ కొత్త దిశగా తీసుకెళ్లారని, గత నలుగేళ్లలో 'అంతర్జాతీయ యోగా డే' ద్వారా మనమంతా గర్వపడేలా చేశారని అన్నారు. జీఎస్‌టీ వంటి పన్నువిధానం వంటివి ప్రవేశపెట్టడం ద్వారా 'టాక్స్ టెర్రరిజం' నుంచి విముక్తి కల్పించారని, ఎల్పీజీ కనెక్షన్ల ద్వారా లక్షలాది మంది మహిళల కన్నీళ్లు తుడిచారని అన్నారు. గత 70 ఏళ్లలో అమెరికా, జపాన్, రష్యా, ఇజ్రాయెల్ సహా ప్రపంచవ్యాప్తంగా శక్తివంతమైన నేతలంతా గౌరవించిన మొదటి ప్రధాని మోదీ అంటూ ప్రశంసించారు. ఇంతకుముందు ఏ ప్రధాని కూడా ఇలాంటి గౌరవం పొందలేదని రాందేవ్ అన్నారు.


## కేంద్ర మంత్రిపై కేసు నమోదు



న్యూఢిల్లీ: రైతులు చేపట్టిన ఆందోళనను 'పబ్లిసిటీ స్టంట్'గా అభివర్ణించి చిక్కుల్లో పడిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌పై కేసు నమోదైంది. సామాజిక కార్యకర్త తమన్నా హస్మి బీహార్‌లోని ముజఫరాపూర్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు దాఖలు చేశారు.

రైతులు కేవలం మీడియా దృష్టిని ఆకర్షించేందుకు దేశవ్యాప్త ఆందోళన జరుపుతున్నారని రాధామోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై విపక్ష నేతలు ఇప్పటికే విమర్శలు గుప్పించారు. మంత్రి పదవి నుంచి ఆయనను తొలగించాలనే డిమాండ్లు కూడా పెరుగుతున్నాయి. 'దేశంలో 12 నుంచి 14 కోట్ల మంది రైతులు ఉంటాయ. సహజంగా ప్రతి రైతు సంఘానికి 1000 నుంచి 2000 మంది రైతులుంటారు. ఏదో ఒక అసాధారణ చర్యకు దిగడం ద్వారా వారు మీడియా దృష్టిని ఆకర్షించాలని ప్రయత్నిస్తుంటారు' అని రాధామోహన్ సింగ్ రైతుల ఆందోళనను తక్కువ చేసి మాట్లాడారు. రుణాల మాఫీ, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయడం వంటి డిమాండ్లపై మధ్యప్రదేశ్, గుజరాజ్, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, హర్యానాలోని వేలాది రైతులు ఈనెల 1న దేశవ్యాప్త ఆందోళన ప్రారంభించాయి.

## శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి చరిత్ర



మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి పేరుతో వెలసిన గ్రామం సంస్థానాధీశుల పరిపాలనకు నిలయమై 18వ శతాబ్దంలో లింగభూపతి మహారాజు కుమార్ కృష్ణభూపతి మహారాజు పాలనలో అలరారింది. ఈ గ్రామానికి పాడేరు ఏజెన్సీతో అనుబంధం వుంది. ఏజెన్సీ దేవతగా వెలసిల్లింది. ఈ అమ్మవారి పండుగ నెల రోజుల పండుగ. సంస్థానాధీశుల ఏలుబడి అనంతరం ప్రజలే అమ్మవారి ఉత్సవాలు జరిపేవారు. అమ్మవారి విగ్రహం పురాతన సాంప్రదాయంలో కీ.శే. ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్మింపబడింది. అమ్మవారి ఆదేశాల మేరకు అత్యంత చొరవతో నూతన ఆలయ నిర్మాణం, వర్తక సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ రూపకల్పన గావించారు. తదుపరి 1981లో శతాధిక ప్రతిష్ఠాపకులు కీ.శే. అయ్యలూరి నీలకంఠ శాస్త్రిగారి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం రూపుదిద్దుకొంది. అలాంటి అమ్మవారిని ప్రతి నిత్యం పూజించి భక్తులు తమ పిల్లలకు కొండమ్మ, కొండలరావుగా పిలుచుకుంటూ నిత్యం తల్లిని పూజిస్తుంటారు. అమ్మవారికి వివిధ ఆభరణాలు చేయిస్తూ తమ భక్తి శ్రద్ధలు చాటుకుంటుంటారు. ఈ విధంగా శుభఫలితాలు పొందుతుంటారు. భక్తుల విరాళాలతో మకరతోరణం, శ్రీ విఘ్నేశ్వర ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, మండపంలో నవదుర్గల ఆలయం, చుట్టూ అష్టలక్ష్ములు, గాయిత్రి దేవి ఆలయం ఇటువంటి వాటితో శోభాయమానంగా అలరారుతున్నాయి. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గదులు, స్నానపు గదులు, మరుగుదడ్లు, తలనీలాలు తీయించుటకు సౌకర్యం, తదితరాలు నిర్మాణం చేయడమైనది. అమ్మవారి గుడి డెవలప్‌మెంట చేస్తూ అందుకు భక్తుల సహాయ సహకారాలు, హుండీ కలెక్షన్లతో డెవలప్‌మెంట్ చేస్తూ ఉన్నారు. ఆడారి తులసీరావుగారు 40 లక్షలతో కల్యాణ మండపాన్ని కొత్తగా నిర్మిస్తున్నారు. 16 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఒక భక్తుడు పాండవుల చెరువును అభివృద్ధిచేసి మధ్యలో శివపార్వతుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఆ తల్లి దీవెనలు అందరికీ కలగాలని కోరుకుంటూ..

## కవి సమయం

### 'ధరలు ధరువు'

సరైనదా...? సరికానిదా...?
ధరలు ధరువు బరువనీ...
దినం వారి జీవనలో, కూలివాళ్ళు యెలాగనీ...? "స"
ఏమియీ పాలననీ....
సర్కారులు దిగజారుడు తనమనీ...
అడకత్తిరి నొక్కుల్లో, కూలివాళ్ళు జనమనీ...
పుష్టిగ తిండికి నోచుకోలేరనీ... "స"
భాగ్యాలు పుడమిన ఇలాగే మనీ...
సిరిభారతి నేలన యిలాగేలనీ...
పందెంలా పోట్లాటలు పదవులకే...
ఎంతైనా ఖర్చుకి వుందనీ... "స"
దోపిడి వర్గానికి రాజ్యమా...?
బుర్రకొట్టి సంపాదన న్యాయమా...?
ఏమేమి చెపుతారు కాలయాపనా...?
చెప్పినవి యెంతొరకు జరిగెననీ...? "స"
బజారు సంచికి డబ్బేమిన్నా...
ధనమున్న వారికి గొప్ప కాదు, సుమా...
ఒక్కరైన బిడ్డకు - తిండెంతుంది?
తిండిలోన సత్తువే - లేదంటుంది? "స"
ఎన్నెన్నో చూస్తేనే -కడుపు నిండునా...?
కడుపు నిండే రోజులు - ఎప్పుడొచ్చునా...? "స"

... రచయిత
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : అధిక జ్యేష్ఠ ; తిథి : సప్తమి పూర్తి; ధనిష్ట మ.2.31; రా.వ.10.18ల 12.02. | మంగళవారం 05-06-2018

**a మేషం** : కోళ్ళ, గొఱ్ఱె, పాడి పరిశ్రమ రంగాలలో వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది. **b వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు. **c మిథునం** : చిట్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. **d కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బంది లెదుర్కో వలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం. **e సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదిం పులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి. **f కన్య** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ సంతానం విద్య, వివాహ విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **g తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించ కుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరో గ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం. **h వృశ్చికం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహకారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం. **i ధనుస్సు** : మీరంటే అందరికీ గౌరవం ఏర్పడుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు. **j మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కాను కలు, శుభాకాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపు నపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం. **k కుంభం** :భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరి కొంత కాలం వాయిదా వేయడం మంచిది. **L మీనం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపార స్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగు మతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసి వస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

## అయ్యప్ప చింతనతో ...

## సంకీర్తన

### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపుతుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని, భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడువర్గాల్లోనూ తలెత్తింది.

విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసుకునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసిపోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూవుండేది.

హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణుభక్తులు పెట్టుకునే నామాలు కూడా శైవులు నాకి అవమానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు.

వీరి నామాలు నాకిన శైవులు విషపభావంతో మరణించేవారు.



ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలిపోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమిటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది.

చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించ లేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహరించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివ కేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతు జాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు.

పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు.

యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా...

అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవ బడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందుకుంటున్నాడు.

31 vsp 05.qxd

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

### మంత్రి అయ్యన్నపాత్రుడు



తారురోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి అయ్యన్న

రావికమతం : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం రావికమతం మండలం కిత్తంపేట గ్రామంలో నవనిర్మాణ దీక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన ర్యాలీలో పాల్గొని అనంతరం తారురోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్ వంటి విభజన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్. రాజు, కొత్తకోట ఎంపిపి దంగేటి రామకృష్ణ, సర్పంచ్ నీలవేణి, టీడీపీ నాయకులు కోట గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధం

రోలుగుంట : ఖరీప్ సాగుకు సంబంధించి రైతులకు పంపిణీ చేసేందుకు పచ్చిరొట్ట విత్తనాలు సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి పి.విజేత తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తొలి విడతగా జీలుగు 800 కిలోలు జనుము, 810 కిలోలు జీలుగ వచ్చాయన్నారు. పంట భూములకు ఎంతో భూసారం కలుగజేసే ఈ విత్తనాలను ప్రభుత్వ రాయితీపై తీసుకెళ్లి సాగు చేసుకోవాలని ఆమె రైతులను కోరారు.

## నేడు దేవరాపల్లి సన్యాసమ్మ ఒడ్డు పండుగ

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి లోని గ్రామ దేవత శ్రీ సన్యాసమ్మ ఒడ్డు పండగను మంగళవారం ఘనంగా నిర్వహిస్తునట్టు అలయ దర్మ కర్త వరదపు రెడ్డి సన్యాసి నాయుడు (లలితనాయుడు )తెలిపారు .ప్రతి ఏడాది జూన్ నెలలో జరుగు ఈ పండగకు జయప్రదం చేయలని అయన కొరారు .ఉదయం నుంచి అమ్మవారి కి భక్తులు పసుపు ,కుంకాలు సమర్పించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు లలితా నాయుడు తెలిపారు .సాయంత్రం భారీగా అమ్మవారి ఉరేగింపు జరుగుతుందన్నారు .పండగ సందర్భంగా సన్యాసమ్మ అలయానికి ప్రత్యేక రంగుల అలంకరణ చేశారు .ఎస్ .కోటకు చెందిన గీతా ఆర్ట్స కళాకారుడు ఆందంగా తీర్చదిద్దిన చిత్రాలు అందరిని ఆలరించాయి.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ హోంగార్డు మృతి

గొలుగొండ : గత నెలలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ హోంగార్డు సాంబశివ(40) కేజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలో గత నెలలో ఆరిలోవ అటవీ ప్రాంతంలో ఏలేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసి బస్సు తిరుగు ప్రయాణంలో వస్తున్న కానిస్టేబుల్, బైక్‌ని ఢీకొట్టిన ప్రమాదంలో కానిస్టేబుల్ అప్పారావు అక్కడికక్కడే మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే అదే రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన హోంగార్డు విప్పల సాంబశివ(40) ఆదివారం తెల్లవారు జామున విశాఖపట్నం ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గొలుగొండ మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన హోంగార్డు గత 20 ఏళ్లుగా హోంగార్డుగా విధులు నిర్వహించాడని తెలిపారు. ఈయన మృతికి పోలీస్ డిపార్టుమెంట్ అంతా శ్రద్ధాంజలి ఘటించారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సబ్బవరం: సబ్బవరం మండలంలో ఎమ్మెల్యే బండారు పర్యటించి నేడు మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బవరంలో నేడు మంగళ వారం మధ్యాహ్నం 2 గంటలకు నివ నిర్మాణ దీక్షకు ముఖ్య అతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ శంకుస్థాపన, ఓపెన్ డ్రైనేజ్ శంకుస్థాపన, గొర్లివానిపాలెం లోని కస్తూరిబా స్కూల్ దగ్గర హౌసింగ్ కాలనీలో శంకుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం సాయంత్రం 4గంటలకు ఆరిపాక గ్రామంలో నవ నిర్మాణదీక్షలో పాల్గొంటారని తెలిపారు. కావున మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## జలసంరక్షణతోనే భావితరాలకు మనుగడ సాధ్యం

భీమునిపట్నం : జలాలను రక్షించిన భావితరాలకు మేలు చేయగలమనీ ఎమ్పీడీవో కె.హరిప్రసాదరావు తెలిపారు. నవనిర్మాణ దీక్ష కార్యక్రమం కాపులుప్పాడ లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్పీడీవో మాట్లాడుతూ నీటిని వృధా చేయరాదని, నీటిని రక్షించిన భావితరాలకు మేలుచేసినవారవమవుతామనీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి యరబాల కృష్ణవేణి, జడ్పీటీసీ సరగడ అప్పారావు, వైస్. ఎంపిపి గరికిన నాగమణి,ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈ సూర్యారావు,సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములపూడిలో మూడో రోజు దీక్షలు



నవనిర్మాణ దీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మూడవ రోజు నవనిర్మాణ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళెం కుమారి లక్ష్మి, మాజీ సర్పంచ్ నర్సింహమూర్తి, పంచాయతీ కార్య దర్శి బివి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

### కొత్త రేషన్ కార్డులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

నాతవరం : అర్హులకు కొత్త రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినట్లు తహశీల్దార్ కనకారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు కుటుంబంతో తీసుకున్న ఫొటో ఆధార్ కార్డు నకళ్లను తీసుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్డులో పిల్లలను జత చేసేందుకు అవకాశం ఉందన్నార. వీటిపై విచారణ అనంతరం కొత్త కార్డులు పంపిణీ చేస్తామన్నారు.

### మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రావికమతం : మరుపాక మోడల్ స్కూల్‌లో 7, 8, 9, 10 తరగతుల మిగిలిన ఖాళీల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 4న ఆధార్ కార్డు, ఫొటోతో ఆ రోజు హాజరు కావాలన్నారు. వీరికి జూన్ 5న ఉదయం 9 గంటలకు అర్హత పరీక్ష నిర్వహిస్తామన్నారు.

### నవనిర్మాణ దీక్షలో భాగంగా విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం : నవనిర్మాణ దీక్షలో భాగంగా సోమవారం ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఆధ్వర్యంలో భీమిలి జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలు వాడడం వలన కలిగే నష్టాలు గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులు కు బహుమతులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్సై లు టివివిఎస్ఎం ఆచారి,కె.మురళి,కళాశాల ప్రిన్సిపాల్ బి.ఉమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### - ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు



క్రీడాకారులను అభినందిస్తున్న రిజిస్ట్రార్ తదితరులు

విశాఖపట్నం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు అన్నారు. మరిడి మాంబ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయు గోల్డెన్ జూబ్లీ మైదానంలో జరుగుతున్న వేసవి బాక్సింగ్ శిక్షణా శిబిరంలో సోమవారం ఉదయం ఎయు రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. పాఠశాలల క్రీడోత్సవాల్లో అర్హత పొందాలంటే చదువుకోవాలన్నారు.ఈ మైదానంలో శిక్షణ పొందిన అనేకమంది క్రీడాకారులు దేశ విదేశాల్లో విశాఖ ఖ్యాతి గౌరవం నిలిపారన్నారు. ప్రముఖ సంఘ సేవకులు ఆజాం అలీ మాట్లాడుతూ గత పాతికేళ్లుగా ఈ బాక్సింగ్ క్లబ్ ద్వారా ఎంతోమందిని తర్ఫీదునిచ్చి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లిన ఘనత ఉందన్నారు. కార్యక్రమంలో బాక్సింగ్ క్లబ్ వ్యవస్థాపకులు దండు నాగేశ్వరరావు, క్లబ్ కోచ్ చెన్నా అప్పలరాజు, రంగస్థల దర్శక నటులు బొట్టా వేణు, హరిహరబాల రెల్లి యువజన సంఘం అధ్యక్షులు ఎన్.ధర్మరాజు, టిడిపి నాయకులు నీలాపు వెంకట్రావు, వైకాపా నాయకులు షేక్ ఖాదర్‌బాబా, చెన్నా సంగీతరావు, పి.నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఫైట్స్ నిర్వహించి, డైట్స్‌ను అందజేశారు.

## భారత వికాస్ పరిషత్ రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా ఎం.వి.రాజశేఖర్ నియామకం



విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నికలు గుంటూరులో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో గల వివిధ జిల్లాలకు సంబంధించిన భారత వికాస్ పరిషత్ నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. భారత వికాస్ పరిషత్ రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా 2018-2019కి గాను విశాఖ నగరానికి చెందిన భారత వికాస్ పరిషత్ సీనియర్ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజ శేఖర్‌ను రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా భారత వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులు సి.విజయ కుమార్, కె.శాస్త్రిలు వీరిని నియమిం చారు. గతంలో వీరు బివిపి విశాఖ నగర శాఖకు రెండుసార్లు కార్య దర్శిగాను, అధ్యక్షునిగాను, పిఆర్‌ఓగాను మరియు బివిపి రాష్ట్ర శాఖకు మీడియా ప్రచారకర్తగాను తదుపరి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగాను వివిధ విభాగాల్లో వీరు ఉత్తమ సేవలందించారు. వీరి సేవలను గుర్తించిన భారత వికాస్ పరిషత్ రాష్ట్ర శాఖ ప్రతిని ధులు వీరిని రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా నియ మించారు. భారత వికాస్ పరిషత్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో వీరు ప్రాతినిథ్యం వహిస్తారు. 2018 - 2019 ఏప్రిల్ వరకు వీరి పదవీ కాలం కొనసాగుతుంది. వీరి నియామకానికి భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకరరావు, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, భారత్ వికాస్ పరిషత్ జాతీయ స్థాయి ఉపాధ్యక్షులు రమేష్ చంద్ జైన్‌లు హర్షం వ్యక్తం చేసి భారత వికాస్ పరిషత్ రాష్ట్ర శాఖ కార్యవర్గసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదవారిని ఆదుకోవడమే మానవ ధర్మము

### మేజర్ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు




ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు

సబ్బవరం : నిరుపేదలను ఆదుకోవడమే మానవ ధర్మమని సబ్బవరం మేజర్ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శివాలయం దరి సోమవారం మథర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాస రావు, ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడమే మానవ ధర్మమని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ఆకలితో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. మథర్ చారిటబుల్ అధ్యక్షుడు వేదూరి సత్యగంగరాజు పేదవారికి చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచ్ ధనిమి రెడ్డి శ్రీనివాసరావు, ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా 120 ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

ట్రస్టు అధ్యక్షుడు వేదూరి సత్య గంగరాజు మాట్లాడుతూ మా ట్రస్టు ద్వారా నిరు పేదలకు ప్రతినెల ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో అనేకసార్లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టి.శేఖర్, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్‌రాక్ నిర్వాసితులకు తక్షణమే రెండు సెంట్ల స్థలం కేటాయించాలి



నర్సీపట్నం : అన్‌రాక్ నిర్వాసితులకు తక్షణమే రెండు సెంట్ల స్థలాన్ని కేటాయించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కె.సూర్యారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అన్‌రాక్ పరిశ్రమకు రైతులు భూములిచ్చినప్పుడు అధికారుల సమక్షంలో జరిగిన ఒప్పందంలో ప్రతి రైతు కుటుంబానికి అదనపు పరిహారం కింద రెండు సెంట్ల స్థలం ఇవ్వడానికి ఒప్పందం కుదిరిందన్నారు. ఇప్పటి వరకు నిర్వాసితులైన 2,600 మంది రైతు కుటుంబాలకు రెండు సెంట్ల చొప్పున స్థలం కేటాయించలేదన్నారు. స్థలం కేటాయించడం కోసం సేకరించిన స్థలాన్నిఇటీవల ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. దీనిపై అన్‌రాక్ యాజమాన్యం స్టే తీసుకువచ్చిందన్నారు. వాస్తవంగా సేకరించిన స్థలంలో లే అవుట్‌లు వేశారని, రెండు సెంట్ల చొప్పున ప్లాట్‌లుగా విభజించారు. నిర్వాసితుల జాబితా కూడా సిద్ధం చేశారన్నారు. గ్రామాల వారీగా డ్రా కూడా తీశారని, స్థలాలు నిర్వాసితులకు అప్పగించే సమయంలో ఈ స్థలాన్ని వివాదంగా మార్చారన్నారు. భూములు పోయి ఉపాధి లేక ఇప్పుడు కనీసం ఇస్తామన్న రెండు సెంట్ల స్థలం కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. తక్షణం నిర్వాసితులకు రెండు సెంట్ల స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదే విధంగా మూసి ఉన్న అన్‌రాక్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్‌రాక్ నిర్వాసితుల పరిసర ప్రాంతాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ పిడి చిన్మయిదేవికి పదోన్నతి

### అనంతరం జిల్లా పిడిగా బదిలీకి రంగం సిద్ధం...?



పిడి చిన్మయిదేవి

విశాఖపట్నం : అంతర్జాలం అందుబాటులో లేకపోయినా విశాఖ ఏజెన్సీలోని 11 మండలాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు నివేదికలు నవర్పించడంలో సమన్వయం, దీర్ఘకాలికంగా ఇన్‌చార్జ్ పిడిగా సేవలను గుర్తించిన స్త్రీశిశు సంక్షేమశాఖ కమిషనర్ విశాఖజిల్లా ఇన్‌చార్జ్ పిడి చిన్మయిదేవికి అనంత పురం జిల్లా పిడిగా పదోన్నతికి ఇస్తూ బదిలీ చేస్తారని తెలిసింది. ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో గర్భిణీ నుంచి ఆమె ప్రసవించిన శిశువు ఐదు సంవత్సరాలు నిండే వరకూ పోషకాహారం అందించడం, ఆరోగ్య సూచనలు ఇవ్వడంతో కీలకపాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్‌ను విశాఖజిల్లాలో గాడిలో పెట్టడంలో తనదైన శైలిలో సహనం, సమన్వయంతో అందరి వద్ద మన్ననలు పొందే స్థాయికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టే జన్మభూమి, సంక్రాంతి సంబరాలు పోషకాహార వారోత్సవాలు వంటి కార్యక్రమంలో వీరి పాత్ర కీలకమే. సింహభాగం జనసమీకరణ, స్టాళ్లు ఏర్పాటు వంటి కీలక పనులు తలపై పడుతూ ఉంటాయి. నాలుగు నెలలుగా కార్యకర్తలు జీతాలు అందకపోయినా సంవత్సర కాలంలో కాంట్రాక్టు సూపర్‌వైజర్లకు జీతాలు రాకపోయినా వారి చేత పని చేయించి సేవలందించే విషయంలో ముఖ్యంగా అన్న అమృతహస్తం సిటీలో ప్రారంభించి నడపడంలో ఆమె కృషి అభినందనీయం. ఈమెకు పిడిగా పదోన్నతి రావడం పట్ల ఉద్యోగులు ఆనందం వళ్లబుచ్చుతున్నారు.

**నియామకాల్లో పారదర్శకతకే ప్రాధాన్యం:**

సూపర్‌వైజర్ పోస్టుల నియామకం ఆర్డీవో స్థాయిలో జరగడం వల్ల ఈమెకు ఎటువంటి కళంకం అంటలేదు. కార్యకర్తలు నియామకాల్లో ఐదుగురు కమిటీ సభ్యులుంటారు. అందరికి మార్కులు వేసే అధికారం ఉండటంతో ఈమెపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా అవి నిలబడలేదు. సమాధానం, సమాచారం, సమన్వయంతో లోపాలు లేకుండా జిల్లా అధికారులతో మెలగడంతో ఈమె సహనమే ఈమెకు కిరీటం.

**పాలనలో పట్టు సాధించారు:**

పరిపాలన విషయంలో సిడిపిఒలకు సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి తన పట్టుసాధించారు. తప్పు జరిగే అవకాశం లేకుండా గుడ్లపై వారానికొక రంగు వేయించారు. ఈ పాస్ యంత్రాలతోనే అంగన్వాడీలకు రేషన్‌షాపు నుండి సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. రక్తహీనత నుండి విముక్తిపై మేము సైతం ప్రోగ్రాంను విజయవంతం చేయించారు.

**కార్యాలయంలో కాలయములు:**

తన కార్యాలయంలో ఉన్న ఉద్యోగిని దురుద్దేశ్యంతో గతంలో ఒక పిడిపై విషప్రచారం చేసి అబాసుపాలయిన విషయం అందరికీ తెలిసిందే. ఆనక ఆమె నిజాయితీని గుర్తించి అందరూ నోళ్లు మూశారు. ఇప్పుడు కూడా ఈమెపై దుష్పచారానికి తెరవేసినట్లు తెలుస్తోంది. ఉద్యోగంలో ఉరుకులు పరుగులు పెట్టి అనారోగ్యాలు పాలై ఆసుపత్రి పాలైన సూపర్‌వైజర్లు, సిడిపిఒల ఆఖరికి పిడి చిన్మయిదేవి కూడా ఉండటం విశేషం. ఇటువంటి అధికారులపైనా విష ప్రచారం అమానుషం.

# తుమ్మపాల ఆనకట్ట నిర్మాణం ఆపాలి

### ఏఈ కి వినతి పత్రం అందజేసిన వ్యవసాయదారుల సంఘం

అనకాపల్లి : శారదానదిపై తుమ్మపాల ఆనకట్ట నిర్మాణ పనులను నిలిపిచేసి గ్రోయిన్ల పట్టా నిర్మాణం చేపట్టాలని స్దానిక వ్యవసాయ దారుల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీరుకు వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా ఏపిరైతు సంఘం నాయకులు బాలకృష్ణ, సిపిఐ నాయకులు కోరిబిల్లి శంకరరావు, ప్రజా రాజకీయ కన్వినర్ కనిశెట్టి సురేష్‌బాబు, వ్యవసాయ దారుల సంఘం నాయకులు విల్లూరి రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ విల్లూరి పైడారావు తదితరులు మాట్లాడుతూ శారదనది పై ఉన్న తుమ్మపాల గ్రోయిన్లకు సమీపంలో అదనంగా నిర్మాణం చేయడానికి నిర్ణయించిన తుమ్మపాల ఆనకట్ట పనులు ఆపాలన్నారు. ఈనెల 23న ఆయకట్టు దారులు ఇదే విషయమై తీర్మానం చేయడం కూడా జరిగిందన్నారు. ఈ నిర్మాణం వలన తగరంపూడి, సీతానగరం, వెంకుపాలెం గ్రామాలకు ముంపు వాటిల్లుతుందని చెప్పారు. దిగువ ప్రాంతాలైన చెర్లోపల్లి యల్లయ్య, నాగులాపల్లి గ్రోయిన్ల వద్ద ఉన్న, ఆయకట్టుకు నీరు పారదని, భూగర్భ జలాలు, అడుగింటి పోయి, తాగుసాగునీరుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. తుమ్మపాల ఆనకట్ట నిర్మాణం నిలిపి సీతానగరం, తగరంపూడి తుమ్మపాల, చెర్పొపల, ఎల్లయ్య, నాగులాపల్లి గ్రోయిన్లను పక్కాగా నిర్మించాలని కోరారు. ఇందుకు అవసరమైన ప్రతిపదానలు చేసి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రస్తుతం ఉన్న గ్రోయిన్లను ఎటువంటి పరిస్తితిల్లో తొలగించరాదని, కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆయకట్టు దారులు పాల్గొన్నారు.

# ఆంధ్ర బ్యాంకు శాఖల ద్వారా ముద్ర రుణాల పంపిణీ



విశాఖపట్నం : సోమవారం ఆంధ్ర బ్యాంకు యొక్క వివిధ శాఖల ద్వారా మంజూరు చేయబడిన ముద్ర రుణాల పంపిణీ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు ద్వారా సుమారు 45 మంది ముద్ర రుణాల లబ్ధిదారులకు రూ. 62 లక్షల విలువగల రుణసదుపాయానికి అర్హత పాత్రలు అందచేశారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ ఇ. కోటి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు ముద్ర రుణాల పంపిణీలో ముందంజలో ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ జిల్లాలో 7269 మంది లబ్ధిదారులకు రుణాలు అందించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ ఈ ముద్ర రుణ పథకం అనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటుచేసిన పథకం అని ఇది చిరు వ్యాపారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానిక అతిధిగా విచ్చేసిన ఎంఎల్‌సి పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 11 కోట్ల మంది లబ్ధిపొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఎకె ప్రధాన, ఎడిఎల్‌ఎం జెఎల్‌ఎన్ మూర్తి, యుసిడి డిపిఒ పి సింహాచలం, బ్యాంకు మేనేజర్‌లు పీవీ రామకృష్ణ, డి. రామచంద్రరావు, యోగిని దేవి, రవి కుమార్ మరియు నరేంద్ర ప్రకాష్ తదితరలు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణం 15వ వార్డు ఎమ్మెల్యే గణేష్ కుమార్ కార్యాలయంలో పేదప్రజల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, బుచ్చా రామారెడ్డి, బొట్టా పరదేశీయాదవ్, బాపూ ఆనంద్, సారిపల్లి సంతోష్, వినయ్, అప్పలరాజు, చింతకాయలు వాసు, తాతాజీ, డాక్టర్ చక్రవర్తి, రెహమాన్, కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఉచితయోగా అవగాహన తరగతులు

యానాం: ప్రభుత్వ ఆయుర్వేద, హెూమియోపతి మరియు యోగా మరియు నెచిరోపతి విభాగమునందు ప్రతిరోజ ఉచిత యోగా అవగాహన తరగతులు నిర్వహించబడుతుందని ఆయుర్వేద హెూమియోపతి వైద్యులు డాక్టర్ స్టిఫన్ స్టాండ్లి తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని జూన్ 21న జిఎంసి బాలయోగి క్రీడా మైదానం నందు ఆరోగ్య, విద్యా, టూరిజం శాఖల ద్వారా యానాంలోని ఎన్‌జిఒ ఆధ్వర్యంలో నిర్వహించ నున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఉచిత యోగాపై అవగాహన నిర్వహించేందుకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఆరోగ్యం మీద అవగాహన సదస్సు నిర్వహిస్తామని అనంతరం యానాం పురవీధిలలో ర్యాలీ నిర్వహించనున్నామన్నారు.

## నీట్ పరీక్షల ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

యానాం : 2017-18 విద్యాసంవత్సరం నీట్ పరీక్షా ఫలితాలలో శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యునత ప్రతిభ కనభరిచి నీట్ పరీక్షలలో క్వాలిఫై అయినట్లు కళాశాల చైర్మన్ నల్లం నాగబాబు తెలిపారు. కె కీర్తన 347, బి శ్రియ రెడ్డి 255, టి. దుర్గాప్రసాద్ 205, కె. కృష్ణ 185, కె. మణికంఠ 150 మార్కులు నీట్‌లో అత్యధిక మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎం. లోవరాజు, గౌరవ చైర్మన్ మంగా సత్యనారాయణ, అధ్యపక బృందం అభినందించారు.

## బిహెచ్‌పివి ఉద్యోగులకు 3వ ఇన్‌స్టాల్మెంట్ చెల్లించాలి

విశాఖపట్నం : బిహెచ్‌పివిలో రిటైర్, విఆర్ ఉద్యోగులకు 3వ ఇన్‌స్టాల్మెంట్ మార్చిలోపుగా చెల్లించాలి, సుమారు 3వేల మందికి జరగాలి. జూన్ మాసం వచ్చినప్పటికి ప్రస్తుత బిహెచ్‌ఇఎల్ యాజమాన్యం చెల్లించకపోవడం విచారకరం. రిటైర్, విఆర్ ఉద్యోగులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. అతితక్కువ పెన్షన్‌తో జీవించాల్సి వస్తున్నది. బిహెచ్‌ఇఎల్ యాజమాన్యం కర్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 3వ ఇన్‌స్టాల్మెంట్ చెల్లించి రిటరైన ఉద్యోగులకు చెల్లించకపోవడం అన్యాయం. ఇప్పటికైన యాజమాన్యం స్పందించి రిటరైన, విఆర్ ఉద్యోగులకు చెల్లించాల్సినటువంటి ఫైనల్ సెటిల్మెంట్, పిఎఫ్, గ్రాట్యూటీ, ఇంటిరియమ్‌రిలీఫ్ చెల్లించాలని ఎస్.జ్యోతీశ్వరరావు, జె.కోటేశ్వరరావు, వై.డి.అప్పారావు, జగన్నాధస్వామి, వై.శరత్‌చంద్ర, టి.గోపాలరావు, పి.సత్యన్నారాయణ, శివరాంమూర్తి విజ్ఞప్తి చేసారు.

## అనూస్‌తో మానసిక ఆనందం

విశాఖపట్నం : అందం అనేది శరీరానికి కారు మానసిక అందం కూడా యువకులు, ముసలివారు, స్త్రీ పురుషులు గుర్తించిన విషయం. బాహ్య అందం కంటే మానసిక అందం ముఖ్యమని భావిస్తున్నారు. దినచర్యలో ఒత్తిడి. పరిసరాలు , పొల్యూషన్ మన శరీరమునకు హానికలిగిస్తున్నాయి. అనూస్ ఎలక్ట్రోలిసిస్ మరియు ఒబేసిటీ (ప్రై) లిమిటెడ్ వారు మూడు దశాబ్దాలు క్రింద ప్రరంభించి ప్రపంచంలోని, స్త్రీలకు అత్యంత విలువైన సేవలందిస్తున్నారు. అనూరాధ, అన్నపూర్ణ, అనుపమ, అనిరుద్ధ అనూస్ సిస్టర్స్‌గా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. బరువు తగ్గించు కార్యక్రమములు, అవాంఛిత రోమముల నివారణ, చర్మ సౌందర్యమునకు, జుత్తురాలుట, తిరిగి మొలుచుట, చుండ్రు నివారణకు అత్యంత ఆధునికమై పద్ధతులు ఉపయోగించి మేలైన ఫలితాలు సాధిస్తున్నారు. అనూస్ ఇప్పుడు యువతులు, కష్టమర్ల చర్మ సౌందర్యం పరిరక్షణ నిమిత్తం కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారు. అదనంగా పేస్‌లిస్ట్, సాంకేతిక విలువలతో కూడిన ఆధునిక వైద్యం అందిస్తున్నారు.

# రావులపాలెంలో నవ నిర్మాణ దీక్ష



రావులపాలెం : 4 వ విడత నవ నిర్మాణ దీక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం రావుల పాలెం పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ నామన రాంబాబు, డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్య నారాయణరెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా రైతు సంక్షేమం - ఆహార భద్రత గూర్చి వివరించారు. అనంతరం ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా మంజూరైన ట్రాక్టరును లబ్దిదారులకు అంద జేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమని, రాష్ట్రం మరింత పురోభివృద్ధి చెందేందుకు టిడిపి ప్రభుత్వానికి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ప్రతి పక్షాలు ఓర్వలేకపోతున్నా యని, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దిగ్విజయంగా అందిస్తున్న ప్రభుత్వం ఒక్క చంద్రబాబు ప్రభుత్వమే అన్నారు. ఈకార్య క్రమంలో ఉప సర్పంచ్ కొవ్వూరి జగ న్నాధరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ జక్కంపూడి వెంకటస్వామి, ఎమ్‌పిటిసిలు యార్లగడ్డ సునీత, జన్మభూమి కమిటీ సభ్యులు, ఏఎన్ఎమ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సాధికార మైత్రిలు, ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనఊరు మనబడి



పరవాడ: మండలకేంద్రమైన పరవాడ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారము మన ఊరు మన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పరవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి. సురేఖ అధ్యక్షతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటి చైర్మన్ పైల హరేష్ మాట్లడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాల విద్యార్థులు నలుగురు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లి కుమార్, యం. శ్రీనివాస్, యం.వి. నాగేశ్వరరావు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# సంజీవినీలో కార్డియాలజీ సేవలు ప్రారంభం

## పాల్గొన్న హోం మంత్రి రాజప్ప

కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యసేవలందించడానికి అన్ని విధాల కృషిచేస్తుందని ఉపముఖ్యమంత్రి, హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రబుత్వం అందిస్తున్న సేవలు వినియోగించుకోవాలని కోరారు. స్థానిక టూటౌన్ నూకాలమ్మ గుడి వెనుకనున్న సంజీవినీ ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగాన్ని రాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవినీ ఆసుపత్రిలో సర్జరీ ధియేటర్ ప్రారంభించి అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. సంజీవినీ ఆసుపత్రిలో నిష్ణాతులైన వైద్యులచే అధునాతనమైన సాంకేతిక



పరికరాలతో వైద్యసేవలు అందిస్తున్నారన్నారు.ఆరోగ్యశ్రీ పథకంతో పాటు వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్యపథకం, ఆరోగ్యరక్ష తదిర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. సామాన్య ప్రజలతో పాటు,ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీసులకు భీమా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలందరికీ ఆరోగ్యం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ఆరోగ్యరక్ష పథకాన్ని సామాన్య ప్రజలకు తక్కువ ధరకే అందించారన్నారు. సంజీవిని ఆసుపత్రిలో కార్డియాలజీ సేవలు ప్రారంభం కావడం శుభసూచకమన్నారు. ఆసుపత్రి ఎండీ నెక్కంటి సూర్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అనేక సంవత్సరాలుగా వైద్య సేవలందిస్తున్న తమ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీగా రూపొందిన అనంతరం ఆరోగ్యశ్రీ, జర్నలిస్టు ఆరోగ్య పథకంతో పాటు క్యాస్ లెస్ సోవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు,మేయర్ సుంకర పావని,తెదేపా నగర అద్యక్షుడు సుంకర తిరుమల కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్ నెక్కంటి జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్ఛగా ఇసుక దోపిడీ





కాకినాడ : గౌతమీ గోదావరిలో అక్రమంగా ఇసుక రవాణా యధేచ్ఛగా కొనసాగుతుంది. తూర్పుగోదావరి జిల్లా కె. గంగవరం మండలం బ్రహ్మపురి ఇసుక ర్యాంపు నుండి తాళ్లరేవు మండలం పిల్లంక ఇసుక ర్యాంపు నుండి లారీలు, ట్రాక్టర్లపై ఇసుక దందా కొనసాగుతుంది. ఇటీవల జిల్లా పరిషత్ సమావేశాలలో ఇసుక దందాపై వైఎస్ఆర్ సిపి కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి , ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రమణ్యంల మధ్య ఇసుక అక్రమ రవాణాపై వాగ్వాదం చోటుచేసుకోవడం ఒకరిపై ఒకరు సీసాలు విసరుకోవడంతో తీవ్ర సంచలనం రేగడంతో ఆ సభలోనే ఉన్న జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్ర ఇసుక దందాపై కొరడా ఝుళిపించడంతో గోవలంక, పిల్లంక బ్రహ్మపురిలోని ఇసుక రవాణా నిలిపివేశారు. దీంతో రెవెన్యూ అధికారులు రంగ ప్రవేశం చేసి ర్యాంపుల వద్ద స్థానిక విఆర్వోలను నియమించి ర్యాంపులు మూసివేశారు. కొన్ని రోజులు గడిచేటప్పటికీ ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, ప్రజాప్రతి నిధులు రాజకీయ వత్తడి తీసుకురావడంతో పిల్లంక, బ్రహ్మపురి ర్యాంపులకు ఇసుక తోలుకోవడానికి అనుమతులు ఇచ్చారంటూ ప్రకటనలు చేస్తూ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. అయితో గోవలంక ఇసుక ర్యాంపుకు అనుమతులు ఇవ్వకపోవడం విశేషం తాళ్లరేవు మండలం వాటర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బాబీ ఇసుక దందాలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు ముఖ్యఅనుచరుడు కావడంతో, బ్రహ్మపురి ఇపుక ర్యాంపుకు రామచంద్ర పురం ఎమ్మెల్యే కోట త్రిమూర్తులు అండదండలతో ఇసుక రవాణా కొనసాగుతుంది. బ్రహ్మపురి ఇసుక ర్యాంపు నుండి వందలాది లారీలపై అర్థరాత్రి 2 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు ఇసుక రవాణా చేస్తున్న వీటిపై అధికారులు ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం విశేషం. ఆయా మండలాలోని తాహశీల్దారుకు, ఆర్ఐ, విఆర్వోలకు ఇసుక బకాసురులు ముడుపులు చెల్లించడంతో ఈ ఇసుకదందా కొనసాగుతుంది. స్థానిక ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యేలు వెన్నుదన్నుగా ఉండటంతో గోదావరిలోని ఇసుకను నెలకు కోట్ల రూపాయలలో తరలించుకుపోతున్నారు. ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణ పనుల పేరిట ఇసుక అందటం లేదంటూ తరలించుకు పోతున్నారు. ప్రజలకు తక్కువ ధరలకు ఇసుక అందిస్తామంటూ చేసిన ప్రకటనలు ప్రకటనలకే పరిమితమై ట్రక్కు రూ. 2500 లకు, లారీ ఇసుక అయితే రూ. 12000 చొప్పున రవాణా చేసుకుంటున్నారు.

ఈ ర్యాంపుల వద్ద విఆర్వోలను నియమించి ప్రజలకు ఉచితంగా ఇసుక అందించేలా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆర్థరాత్రి నుండి మధ్యాహ్నం వరకు జరుగుతున్న ఇసుక దందాను నిలుపుదల చేయాలని ఈ వ్యవహారానికి సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులపైనా సమగ్ర దర్యాప్తుచేసి చర్యలు చేపట్టాలని, గోవలంక ఇసుక ర్యాంపుకు అనుమతు ఇచ్చేలా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామల ప్రజలు కోరారు.

## సైబర్ నేరాల నియంత్రణకు

# అవగాహాన తరగతులు

విశాఖపట్నం : సైబర్ నేరాల నియంత్రణకు నగర పోలీసు అధికారులతో నగరంలో బీచ్‌రోడ్డులో సోమవారం పోలీస్ గెస్ట్ హౌస్‌లో అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంధ్రప్రదేశ్ ఐజీపీ ట్రైనింగ్ ఐసీఎస్ సంజయ్ హాజరయ్యారు. ఆయనతో పాటు నగర పోలీసు కమీషనర్ టి. యోగానంద్, జాయింట్ కమీషనర్ డి. నాగేంద్ర కుమార్, విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ప్రస్తుత సమాజంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలిజీస్ యొక్క ప్రభావం పెరిగిపోవడం వలన నేరస్తులు కూడా కంప్యూటర్స్, స్మార్ట్ ఫోన్స్ సహాయంతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. వీటిని అరికట్టేందుకు దేశంలో పోలీసు శాఖ వారికి సైబర్ క్రైంలో అవగాహన కల్పించడంలో భగంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో విశాఖ పోలీసులకు ఈ శిక్షణా తరగతుల ద్వారా తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ శిక్షణ కేవలం అధికారులకు మాత్రమే కాకుండా కిందస్థాయి పోలీసులకు కూడా అవసరమన్నారు. ముఖ్యంగా ఈ మూడు రోజుల తరగతుల్లో ఆన్‌లైన్ మోసాలు, సైబర్ అక్రమాలు, ఈ మెయిల్ త్రెడ్స్, ఫేక్ పేస్‌బుక్ ప్రొఫైల్స్ వంటి సైబర్ క్రైం నుండి రక్షణ పద్ధతులుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ శిక్షణ తరగతిలో ఒక్కోక్క బ్యాచ్‌లో 20 - 25 మంది అధికారులు పాల్గొంటారన్నారు. ఇదే విధంగా సిటీ పోలీసు శాఖకు చెందిన సుమారు 200 మంది అధికారుల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

# ఎస్‌సి ఎస్‌టి చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తాం

## రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు నల్లి రాజేష్



రావులపాలెం: దేశం, రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు నల్లి రాజేష్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు గ్రౌండ్‌లో జరిగిన మాల మహానాడు సమా వేశానికి రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు నల్లి రాజేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పార్లమెం టులో ఎస్‌సి., ఎస్‌టి., చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న వైనాన్ని ఖండించారు. దేశంలో, రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. ఎస్‌సి., ఎస్‌టి లోన్ల సబ్సిడీల రూపంలో కాకుండా యూనిట్ల రూపంలో అందివ్వాలని, లోన్లు నిష్పక్షపాతంగా వ్యవహరించి, జన్మభూమి కమిటీలకు అతీతంగా అందివ్వాలని తెలిపారు. అనంతరం నియోజక వర్గ కమిటీలను నియమిం చారు. కొత్తపేట నియోజక రవ్గ అధ్యక్షనిగా యాలంగి యువరాజు, రావులపాలెం మండల అధ్యక్షునిగా గుజ్జ రవికుమార్, కొత్తపేట మండల అధ్యక్షునిగా కాండ్రు వెంకటేష్, ఆ4లమూరు మండల అధ్యక్షునిగా జల్లూరి ఏసులను నియమించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుపల్లి కృష్ణ, నన్నేటి పుష్పరాజ్, కర్ణి జోగయ్య, సరెళ్ళ శ్రీనివాసు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## పాకెట్‌మనీ అమ్మ దగ్గరే తీసుకుంటా!



ప్రస్తుతం అందాల తారలంతా కేవలం నటనకే తమ ప్రతిభను పరిమితం చేయడానికి ఇష్టపడటం లేదు.సినిమాల్లో నటిస్తూనే మరోవైపు వ్యాపారరంగాల్లో తమ ముద్రను చాటుకుంటున్నారు. ఇప్పటికే తమన్నా ఆభరణాలు, తాప్సీ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థలను ప్రారంభించి విజయవంతమయ్యారు. వారి బాటలోనే చాలా మంది నాయికలు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే పనిలో పడుతున్నారు. అయితే కాజల్ మాత్రం నటన తప్ప తనకు మరో వ్యాపకమేది తెలియదని చెబుతున్నది. ఆమె మాట్లాడుతూ సినిమా కథేంటి?అందులో నా పాత్రకున్న ప్రాధాన్యత ఎంత? దానికి నేను ఏ మేరకు న్యాయం చేయగలననే విషయాల గురించే ఆలోచిస్తాను. అంతేకానీ నా పారితోషికం ఎంత పెరిగింది? ఆ డబ్బును ఎందులో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయనే లెక్కలు తెలియవు. ఆర్థిక పరమైన అంశాల పట్ల నాకున్న పరిజ్ఞానం శూన్యం. ఆ బాధ్యతలన్ని మా అమ్మానాన్నలకే అప్పగిస్తాను. ఇప్పటికీ నా పాకెట్‌మనీని అమ్మనే అడిగి తీసుకుంటాను అని చెప్పింది. అలాగే తన పెళ్లి గురించి మాట్లాడుతూ పెద్దలు కుదిర్చిన పెళ్లా? ప్రేమ వివాహమా? అన్నది ఇప్పుడే చెప్పలేను. మా ఇంట్లో వాళ్లకునాపై నమ్మకం ఎక్కువ. ఏం చేసినా ఆలోచించే చేస్తానని నమ్ముతారు. ఒకవేళ లవ్‌మ్యారేజ్ చేసుకున్నా ఇంట్లోవారిని ఒప్పించే పెళ్లాడుతాను అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కాజల్.. బెల్లంకొండ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేస్తున్నది.

## పెళ్లంటే ఫోబియా!



నటిస్తున్నది. ఈ సందర్భంగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి గురించి పలు ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించింది షాలిని పాండే. నాకు పెళ్లంటే ఓ రకమైన ఫోబియా. ప్రస్తుతం పెళ్లి గురించి ఎలాంటి ఆలోచనలు లేవు. కెరీర్‌లో ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సివుంది.

ప్రస్తుతం యువత ప్రేమ వివాహాలకే ప్రాధాన్యతనిస్తున్నారు. నా దృష్టిలో అదే బెస్ట్ ఛాయిస్.

ఓ వ్యక్తి గురించి పూర్తిగా తెలుసుకున్నాకే అతనితో వివాహబంధానికి సిద్ధపడటమే మంచిదనుకుంటాను అని చెప్పింది. సినిమాల్లోకి రాకముందే ప్రేమ వ్యవహారాల్లో మీకు బ్రేకప్స్ వున్నాయట కదా అనే ప్రశ్నకు స్పందిస్తూ నేనిప్పటివవరకు ఎవరినీ ప్రేమించలేదు.

అవన్నీ నిరాధారమైన వార్తలు. చిత్రసీమలో ప్రవేశానికి నా తల్లిదండ్రులను ఒప్పించడానికే ఎంతో కష్టపడ్డాను. ఇంకా నాకు ప్రేమించే టైమెక్కడిది? అని సమాధానమిచ్చింది. ప్రస్తుతం షాలిని పాండే తమిళంలో కాదల్ అనే చిత్రంలో నటిస్తున్నది. తెలుగులో వచ్చిన హండ్రెండ్ పర్సంట్ లవ్ చిత్రానికి రీమేక్ ఇది.

అర్జున్‌రెడ్డి చిత్రంలో అందం, అమాయకత్వం కలబోసిన ప్రీతి పాత్రలో యువతరం హృదయాల్ని కొల్లగొట్టింది షాలిని పాండే. ఒక్క సినిమాతోనే కావాల్సినంత అభిమానుల్ని సంపాదించుకుంది. ఇటీవలే మహానటి చిత్రంలో సావిత్రి స్నేహితురాలి పాత్రలో తళుక్కున మెరిసిన ఈ సొగసరి ప్రస్తుతం తమిళంలో రెండు చిత్రాల్లో

## వేసవిలో సైరా



చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చారిత్రక చిత్రం సైరా. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సురేందర్‌రెడ్డి దర్శకుడు. ఈ నెల 7 నుంచి మూడో షెడ్యూల్ ప్రారంభంకానుంది. ఈ చిత్రాన్ని 2019 వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నయనతార కథానాయిక. ఈ సినిమాలో బిగ్ బి అమితాబ్‌బచ్చన్ రాజగురువు పాత్రలో కనిపించబోతున్నారు. రెండో షెడ్యూల్‌లో అమితాబ్‌తో పాటు కథానాయిక నయనతార పాల్గొనగా కొన్ని కీలక ఘట్టాలను తెరకెక్కించారు. ఈ చిత్రంలో తమన్నా ఓ కీల పాత్రను పోషిస్తున్నది. సంప్రదాయ నృత్యకారిణిగా ఆమె పాత్ర తీరుతెన్నులు విలక్షణంగా ఉంటాయని చిత్ర బృందం చెబుతున్నది. మూడో షెడ్యూల్‌లో చిరంజీవి, తమన్నాలపై కొన్ని ముఖ్య సన్నివేశాల్ని హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో తెరకెక్కిస్తారని సమాచారం. అత్యుత్తమ నిర్మాణ విలువలతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. విజయ్ సేతుపతి, జగపతిబాబు, సుదీప్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కొణిదెల ప్రొడక్షన్స్ పతాకంపై రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో తెరకెక్కిస్తున్నారు.

## నిశ్చితార్థం జరిగింది!



కొత్త బంగారులోకం చిత్రం ద్వారా తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది శ్వేతాబసుప్రసాద్. తొలి చిత్రమే ఆమెకు యువతలో మంచి ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టింది. అనంతరం కళావర్ కింగ్ రైడ్ కాస్కో వంటి చిత్రాల్లో నటించింది. అయితే కెరీర్‌తో పాటు వ్యక్తిగతంగా ఎదురైన సమస్యల కారణంగా ఆమె జీవితం సాఫీగా సాగలేదు. అనుకోని వివాదాల్లో చిక్కుకుని సతమతమైంది. ఆ తర్వాత కొన్నాళ్లకు హిందీ సినిమాల్లో, సీరియళ్లలో నటించింది. తాజాగా ఈ సుందరి పెళ్లిపీటలెక్కబోతున్నది. బాలీవుడ్ దర్శకుడు రోహిత్ మిట్టల్‌ను శ్వేతాబసుప్రసాద్ వివాహం చేసుకోబోతున్నారు. తామిద్దరం నాలుగేళ్లుగా ప్రేమలో వున్నామని, గత ఏడాదే ఇద్దరికి నిశ్చితార్థం జరిగినట్లు శ్వేతబసుప్రసాద్ వెల్లడించింది. రోహిత్‌కు గోవాలో ప్రేమ గురించి చెప్పాను.

తర్వాత పునేలో నా ప్రేమకు అంగీకారం తెలిపాడు. మా ఇద్దరి ఇంట్లోవారు కూడా ఒప్పు కున్నారు. మా నిశ్చితార్థం జరిగిపోయింది. పెళ్లికి ఇప్పుడే తొందరపడటం లేదు అని చెప్పింది శ్వేతాబసుప్రసాద్. ప్రస్తుతం ఆమె తెలుగులో గ్యాంగ్‌స్టర్స్ అనే వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నది. బాలీవుడ్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నది.

## జోరు తగ్గిన తమన్నా...

ప్రస్తుతం తెలుగులో తమన్నా జోరు తగ్గింది. గతంలో ఏడాదికి ఐదారు సినిమాలు చేస్తూ వచ్చిన ఆమె కొంతకాలంగా సినిమాల ఎంపికలో నిదానంగా అడుగులు వేస్తున్నది. అభినయప్రధాన పాత్రలు, ప్రత్యేక గీతాలపై దృష్టిసారిస్తున్నది. తాజాగా క్వీన్ తెలుగు రీమేక్‌లో కథానాయికగా నటిస్తున్నది తమన్నా. కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో హిందీలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో రీమేక్ చేస్తున్నారు.






## మరో కాంబినేషన్‌లో...

చిత్రసీమలో కొన్ని కాంబినేషన్లకు తిరుగు వుండదు. అవి చరిత్రపుటల్లో తమదైన రికార్డుల్ని లిఖించుకొని వుంటాయి. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి-ప్రభాస్ కాంబినేషన్ ఆ కోవకే చెందుతుంది. వీరిద్దరి కలయికలో రూపొందిన ఛత్రపతి బాహుబలి బాహుబలి-2 చిత్రాలు ఏ స్థాయిలో సంచలనం సృష్టించాయో అందరికి తెలిసిందే. ముఖ్యంగా బాహుబలి సిరీస్ భారతీయ సినీ ప్రియుల్ని సమ్మోహితుల్ని చేసింది. దేశీయ బాక్సాఫీస్ చరిత్రలో అత్యధిక కలెక్షన్లను సాధించిన రెండోచిత్రంగా బాహుబలి-2 నిలిచింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం తాజాగా రాజమౌళి-ప్రభాస్ కాంబినేషన్ మరోమారు పునరావృతం కానుందని తెలుస్తున్నది. ప్రస్తుతం ప్రభాస్ సాహో చిత్రంలో నటిస్తున్నారు. ఈ సంవత్సరాంతంలో ఈ సినిమా ప్రేక్షకులముందుకురానుంది. సాహో తర్వాత ప్రభాస్ మరే సినిమాకు అంగీకరించలేదు. ఇదిలావుండగా ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లతో భారీ మల్టీస్టారర్ చేయబోతున్నారు రాజమౌళి. ఈ చిత్రం ఈ ఏడాది చివరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయిన వెంటనే రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్ నటించే చిత్రం సెట్స్‌మీదకు వెళ్తుందని సమాచారం. బాహుబలి సిరీస్‌లో జానపద ఇతివృత్తాన్ని ఎంచుకున్న రాజమౌళి..ప్రభాస్‌తో చేయబోయే తదుపరి చిత్రానికి పూర్తిగా వాణిజ్య హంగులున్న కథాంశాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తున్నది. రాజమౌళి శైలి హంగులతో ఆబాలగోపాలన్ని అలరించేలా ఈ చిత్రానికి రంగం సిద్ధమవుతున్నదని తెలుగు సినీ వర్గాల సమాచారం.





# మోదీ ప్రకటనను స్వాగతించిన చైనా

బీజింగ్ : సరిహద్దు సమస్య సహా పలు అంశాల పరిష్కారంపై భారత్, చైనా పరిణితితో వ్యవహరిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ సింగపూర్‌లో చేసిన వ్యాఖ్యలను బీజింగ్ స్వాగతించింది. మోదీ ప్రకటన సానుకూల పరిణామమని పేర్కొంది. భారత్-చైనా సంబంధాలపై ప్రధాని మోదీ చేసిన సానుకూల ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి హ చునింగ్ చెప్పారు.ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య ఇటీవల బీజింగ్‌లో జరిగిన భేటీలో పలు అంశాలపై కుదిరిన ఒప్పందాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఇరువురు నేతల భేటీలో అంతర్జాతీయ అంశాలతో పాటు పలు ద్వైపాక్షిక అంశాలపై సంప్రదింపులు జరిగాయని, పలు అంశాలపై ఏకాభిప్రాయానికి వచ్చారని పేర్కొన్నారు.విభేదాల పరిష్కారంలో తెలివైన, పరిణితితో కూడిన మార్గంతో ముందుకెళ్లాలని ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయని గుర్తుచేశారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి సామరస్యాలు నెలకొనేలా పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయని చెప్పారు. మరోవైపు జూన్ 9, 10 తేదీల్లో షాంఘై సదస్సు నేపథ్యంలో మోదీ, జిన్‌పింగ్ క్వింగ్దాలో మరోసారి భేటీ అవుతారని భావిస్తున్నారు.




# బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే నా అజెండా

- బొగ్గు శ్రీనుకు ప్రజా బంధు పార్టీ మద్దతు
- ప్రజాభీష్టం మేరకే 'ఉత్తరంనుండి పోటీ చేస్తా
- రెండు దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తున్నా
- మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి బొగ్గు శ్రీను



విశాఖ సిటీ : మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధి విధానాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ తరుణంలో ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజా నాయకుడిగా ఉన్న వ్యక్తికే రాజకీయ మనుగడ ఉంటుందని మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి, సంఘ సేవకుడు బొగ్గు శ్రీను పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఎన్‌హెచ్-5లో ఉన్న కేరళ కళా పరిషత్ హాలులో ఇండియా ప్రజా బంధు జాతీయ పార్టీ ఆధ్వర్యంలో బొగ్గు శ్రీను సహాయ సహకారాలతో స్వర్ణ భారత నిర్మాణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గం అన్ని వార్డుల నుంచి భారీగా ప్రజలు బొగ్గు శ్రీను అభిమానులు తరలి వచ్చారు. ఇందులో భాగంగా జరిగిన ఇండియా ప్రజా బంధు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం వేదికగా బొగ్గు శ్రీను తన రాజకీయ అరంగేట్రం ప్రకటించారు. తాను రెండు దశాబ్దాలుగా రాజకీయ జీవితంలో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నానని, మరింత సేవ చేసేందుకు దళిత, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలకు అండగా నిలిచేందుకు ఏ పార్టీ వారు తమ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటారో ఆ పార్టీలో చేరుతానని అన్నారు. తాను రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేస్తున్నానని, తనకు పదవులపై వ్యామోహం లేదని ఆయన ప్రజలకు మరింత చేరువగావాలన్న మరింత ప్రజా సేవ విస్తృతం చేయాలన్నా అందుకు రాజకీయ అండదండలు కావాలి. అందుకు ప్రజాభీష్టం, మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి రానున్న ఎన్నికల్లో శాసనసభ్యునిగా పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



యువనాయకుడు మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి బొగ్గు శ్రీను తన రాజకీయ అరంగేట్రంపై ప్రకటన విడుదల చేశారు. అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే వ్యక్తిగా ఉత్తర నియోజకవర్గంలో పేరుగాంచిన బొగ్గు శ్రీను ఈ మధ్య కాలంలో కొన్ని రాజకీయ పార్టీలలో చేరుతారని ఊహాగానాలు వెలువడ్డాయన్నారు. వీరందరి ప్రశ్నలకు సమాధానంగా కేరళ కళా సమితి వేదికగా పలువురి ప్రశ్నలకు నివృత్తి కలిగించారు.

### బొగ్గు శ్రీనుకు ప్రజా బంధు పార్టీ మద్దతు

విశాఖ వేదికగా నిర్వహించిన ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశములో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అద్దంకి రంజిత్ ఓఫిర్ మాట్లాడుతూ ప్రజా సేవకునిగా, గ్రామ అధ్యక్షునిగా, జాతీయ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయి పదవినలంకరించిన ప్రజా నాయకుడు బొగ్గు శ్రీను లాంటి సంఘ సేవకుడు ప్రజా జీవితంలో వస్తున్నారంటే ఆయనకు ఇండియా ప్రజా బంధు పార్టీ తమ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు.

ఉత్తర నియోజకవర్గంలో బొగ్గు శ్రీను తన విధి విధానాలకు నచ్చిన ఏ పార్టీ నుండి పోటీ చేసినా తాను స్వయంగా ఆయనకు తమ పార్టీ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అధ్యక్షుడు అద్దంకి రంజిత్ ఓఫిర్ హామీ ఇచ్చారు.




చదవండి
చదివించండి
విజయభాను

### 'కావేరీ' పరిష్కారం ఉభయులకూ కీలకం: కుమారస్వామి

బెంగళూరు: కావేరీ జలాల సమస్య పరిష్కారం చాలా కీలకమని కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి అన్నారు. ఈ అంశంలో తమిళనాడుతో ఎలాంటి విభేదాలున్నా వాటిని పక్కనపెట్టి సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఉభయ రాష్ట్రాల రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నటుడు, రాజకీయనేత కమల్‌హాసన్‌తో కలిసి కుమారస్వామి సోమవారం మీడియాతో మాట్లాడారు.

కర్ణాటక, తమిళనాడు మధ్య విభేదాలకు ఎలాంటి తావు ఉండకూడదని కుమారస్వామి ఈ సందర్భంగా అన్నారు. 'మనం (కర్ణాటక, తమిళనాడు) సోదరుల్లా సుహృద్భావ సంబంధాలు కొనసాగించాలి. సమస్యలేమైనా ఉంటే విభేదాలకు తావులేకుండా మనం పరిష్కరించుకోవాలి. కర్ణాటక, తమిళనాడు రైతుల ప్రయోజనాలు చాలా కీలకం' అని అన్నారు. కావేరీ సమస్య పరిష్కారంపై కుమారస్వామి అభిప్రాయలతో కమల్‌హాసన్ ఏకీభవించారు. 'కావేరి మేనేజిమెంట్ బోర్డు ఏర్పాటు కావాల్సి ఉంది. ఇదే తరహాలో ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి కావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఇదే దృక్పథంతో మనం త్వరితగతిన ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. మనం జలాలను పంచుకోవాలి...ఇందులో రెండో మాటకు తావు లేదు' అని కమల్ అన్నారు.

కావేరీ జలాల పంపిణీపై గత ఫిబ్రవరి 16న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కీలక తీర్పు నిచ్చింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750
















VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com